57357

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

సెప్టెంబర్ 21, 2008

మలేసియాలో... ఎన్నెన్నో అందాలు...

హ్యాపీ బర్త్‌డే

(2008 సెప్టెంబర్ 21నుంచి- 2008 సెప్టెంబర్ 27 వరకు)

ఎన్. అమన్(డుగ్గీ)
8సం॥, సెప్టెంబర్-24
ఝాన్సీలక్ష్మి-తాతారావు
విశ్వేశ్వరాయపురం-తూ॥గో

వి.వి. దీక్షిత(అర్చన)
7సం॥, సెప్టెంబర్-24
మాధవి-శశికుమార్
అశోక్‌నగర్-హైదరాబాద్

భీష్మబ్రహ్మణి
7సం॥, సెప్టెంబర్-25
కల్పన-బాలకృష్ణ
నాగర్‌కర్నూలు-మ॥నగర్

ఎం. హాసిత్
3సం॥, సెప్టెంబర్-26
పుష్పలత-సుధాకర్
కోలుపారు-కృష్ణా

కరుణకుమార్
సెప్టెంబర్-24
జ్యోతి
విజయవాడ-కృష్ణా

పి. హేమసాయిదేవి
5సం॥, సెప్టెంబర్-2003
సత్యవాణి-నారాయణరాజు
రాజమండ్రి-తూ॥గో

ఎస్. అనూష
3సం॥, సెప్టెంబర్-27
లక్ష్మమ్మ-రామస్వామి
మాధవానిపల్లి-మ॥నగర్

ఎన్. షైనీ
1సం॥, సెప్టెంబర్-2007
శాంతి-మునేష్
పడమటిపాలెం-తూ॥గో

పి. స్నేహశ్రీ
2సం॥, సెప్టెంబర్-2006
కోటేశ్వరి-శంకర్
కాజా-గుంటూరు

ఆర్. దీపిక
10సం॥, సెప్టెంబర్-1998
యాదమ్మ-ఎల్లయ్య
చిన్నగోల్కొండ-రంగారెడ్డి

ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళ్లాలి

మన అతిథి

పేరు	:	పలవల కుసుమకుమారి
స్వస్థలం	:	మదనపల్లి (చిత్తూరు జిల్లా)
పుట్టిన తేదీ	:	22-11-1951
తల్లిదండ్రులు	:	పలవల రామకృష్ణారెడ్డి, పలవల సుబ్బమ్మ
విద్యాభ్యాసం	:	ఇంటర్మీడియట్: మదనపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల డిగ్రీ: పద్మావతి మహిళా కాలేజీ (తిరుపతి) ఎమ్‌ఏ తెలుగు: ఎస్‌వి యూనివర్శిటీ పిహెచ్‌డి: ఎస్‌వి యూనివర్శిటీ
వృత్తి	:	శ్రీకృష్ణదేవరాయల యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్
నచ్చిన వ్యక్తులు	:	మహాత్మాగాంధీ, అబ్రహాం లింకన్
బలహీనత	:	ఏమీ లేవు
బలం	:	ఆత్మవిశ్వాసం
అభిరుచులు	:	పుస్తక పఠనం, ప్రజాసేవ, సంగీతం, కొత్త ప్రదేశాలను సందర్శించడం
మరచిపోలేనిది	:	ఉద్యోగంలో చేరిన తర్వాత తీసుకున్న మొదటి జీతం
పర్యటించిన ప్రదేశాలు	:	అమెరికా, సింగపూర్, మలేసియా, బ్యాంకాక్, ఈజిప్టు, చైనా, అలెగ్జాండ్రియా

భారతదేశంలో ఉపాధి వనరులు పుష్కలంగా ఉన్నాయి. వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలి. అభివృద్ధి చెందిన దేశం అమెరికా కంటే భారతదేశంలో ఉన్నటువంటి మహిళలకు వృత్తిరీత్యా మంచి గౌరవం ఉంది. దీన్ని ఉపయోగించుకుని మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకోవాలి. ప్రపంచంలోనే భారత దేశ విద్యార్థులకు మంచి గుర్తింపు ఉంది. విద్యార్థులు నిరాశపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకెళ్లాలి. విద్యార్థినులు కూడా అన్ని రంగాల్లోను రాణించాలి. తాము మహిళలమని, తక్కువనే అభిప్రాయం వారిలో ఉండకూడదు. ఉన్నత విద్య అభ్యసించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని వారు సద్వినియోగం చేసుకోవాలి. మానవత్వం, నైతిక విలువలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి.

P. KusumaKumari

ఈ సంచికలో....

టపా	...	2
ఆరోగ్యం	...	3
తెలుసుకుందామా	...	7
సీరియల్	...	8
సినిమా	...	10
రుచి	...	11
బాలనేస్తాలు	...	12

ఇంకా...



అట్టమీది కథ	...	14
విజ్ఞాన వీచిక	...	20
మనసా... తెలుసా	...	21
సలహాలు	...	23
కొత్త పుస్తకాలు	...	24

మంచిపుస్తకం ...18

'చండాలం' చరిత్ర

చూద్దామా... 4

టవర్ ఆఫ్ లండన్

లాహిరి 22

కిషన్ కిరీటంలో స్వర్ణకమలం





నిజంగా మంచి వ్యాసం

సెప్టెంబర్ 7 స్నేహ సంచిక ఎంతో విజ్ఞానదాయకంగా వుంది. రాకాసి బల్లుల జాతి ఎలా అంతరించిందో సహేతుక కారణాలతో వ్యాసం అందించారు. డైనోసార్ల అలవాట్లు, ఆహార నియమాలు, ఇతర జంతువుల నుండి అవి ఎలా తమని తాము కాపాడుకొనేవో.... లాంటి విషయాలు, విజ్ఞానదాయకంగా వున్నాయి. 'ఓమంచి పుస్తకం' శీర్షికలో 'ఇడ్లి-వడ ఆకాశం' పుస్తకం గురించి సమీక్ష అందించారు. అయితే ఈ గ్రంధాన్ని మీరు చాలా ఆలస్యంగా స్వీకరించారు. మేము దీన్ని గతంలోనే చదివాం. 'ఆరోగ్యం' శీర్షికలో గుండె ఆపరేషన్ల గురించి ఇచ్చిన 'యాంజియోప్లాస్టీ' వ్యాసం ఉపయోగకరంగా వుంది. ప్రస్తుతం గుండె ఆపరేషన్లు చేస్తున్న వైద్య విధానం, నివారణ, పరీక్షలు, ప్రస్తుతం గుండె జబ్బు లేని వారు ఆచరించవలసిన జీవనశైలి ప్రతి ఒక్కరికీ ఉపయోగకరంగా ఉన్నాయి. నిజంగా మంచి వ్యాసం ఇది.

గూరుడు అశోక్, గోదూర్,
కరీంనగర్.

యాంజియోప్లాస్టీ విజ్ఞానదాయకం

ఆరోగ్యానికి సంబంధించి ఇప్పుడు యువతలో కూడా గుండె జబ్బులు పెరుగుతున్నాయి. యాంజియోప్లాస్టీ, బైపాస్ సర్జరీ, యాంజియోగ్రాం మొదలగు విధానాలు అమలులో వున్నప్పటికీ అందరూ గుండె జబ్బులకు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. వ్యాసం ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాం. 'సెప్టెంబర్8 మూడు ప్రాధాన్యాలు' వ్యాసం బాగుంది.

టి. శ్రీరామమూర్తి,
గాజువాక, విశాఖ.

ఆశ్చర్యపరచిన అట్టమీది కథ

సెప్టెంబర్ తొలి ఆదివారం స్నేహ సంచికలో అట్టమీది కథగా 'సెలిబ్రిటీ ఫొటోల కోట్ల బేరం' ఉదంతం మమ్మల్ని ఆశ్చర్య చకితుల్ని చేసింది. కుసుమకుమారి కథ 'పండుటాకు' బావుంది. 'శిల్పాల వనం" ఫొటోలు సజీవంగా నైపుణ్యతను, కళా వైశిష్ట్యాన్ని పుణికి పుచ్చుకుని, నయనానందకరంగా, ఆకర్షింపచేసే విధంగా ఉన్నాయి. 'చూద్దామా'లో 'పవాపురి' గురించి తెలుసుకున్నాం. 'విజ్ఞానవీచిక' ద్వారా రాకాసి బల్లుల పుట్టుపూర్వోత్తరాలు, అవి అంతరించిపోవడానికి కారణాలను సవివరంగా తెలుసుకోగలిగాం. రాము, హరి 'కార్టూన్లు' కడుపుబ్బ నవ్వించాయి. 'అమెరికన్ దేగ' సీరియల్ అదే ఉత్కంఠతో కొన సాగుతోంది. 'బాలనేస్తాలు'ను ఈ వారం రంగుల పేజీల్లో చూడడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపాదించిన విజ్ఞా నాన్ని ఇతరులకు పంచే సమున్నత ఆశయాన్ని అభివ్యక్తీకరించిన, మన అతిథి నర్సింహారెడ్డి గారికి మా కృతజ్ఞతలు.

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం జంక్షన్, శ్రీకాకుళం.

చిరస్మరణీయం చక్రపాణీయం

ఈ వారం 'మంచి పుస్తకం' శీర్షికలో వచ్చిన వ్యాసం బాగుంది. సినిమా ప్రేక్షకులకు నాటి ఉత్తమ సినిమాల నిర్మాత చందమామ పత్రికకు ఆరాధ్యుడు అయిన చక్రపాణి గూర్చి తెలియజేశారు. ఆయన చమత్కారాలు, ఛలోక్తులు ఆణి ముత్యాల్లాంటి చిత్రాలగూర్చి విపులంగా రాశారు.

ఆచార్య నూతినారాయణరావు,
గడ్డి అన్నారం, హైదరాబాద్.

సెలబ్రిటీల ఫొటోలూ "విలువైనవే!"

తమకు పుట్టిన పిల్లల మొదటి ఫొటోలను, పెళ్ళి సంబరాల వేడుకల చిత్రీకరణకు వేలం పాటలు నిర్వహించి 'కోట్లు" డిమాండ్ చేస్తున్న హాలీవుడ్ ప్రముఖుల విశేషాలను గురించి సెప్టెంబర్ 7న 'అట్టమీదికథ' శీర్షిక ద్వారా తెలుసుకున్నాం. తమ నటన ద్వారా కోట్ల పారితోషకాన్ని తీసుకుంటే ఫర్వాలేదు కాని తమ ఫొటోలకు కూడా ధరని నిర్ణయించడం ద్వారా తమ అభిమానులను, వినియోగదారులను మోసం చేసిన వారవుతున్నారు. 'ఆరోగ్యం' శీర్షికలో గుండెకు సంబంధించిన చికిత్స గురించి తెలియజేశారు. 'విజ్ఞానవీచిక' శీర్షిక ద్వారా డైనోసార్ల సమాచారం ఆసక్తి కల్గించింది.

గొల్లమందల సురేష్‌కుమార్,
సీతారాంపురం.

'శిల్పాల వనం' అద్భుతం

సెప్టెంబర్ 7 'అట్టమీదికథ' శీర్షికలో సెలబ్రిటీ ఫొటోలు కోట్లు పలికే బేరాలు వ్యాసం బాగుంది. పండగలకి, విందు వినోదాలకు ఫొటోలకు ఎక్కువ గిరాకీ వుంది. శిల్పాల వనంలో అడవిలో అద్భుతాలు, శిల్పాల బొమ్మలు చూస్తేనే అర్థమవుతుంది సృష్టికి, సృజనకు అంతంలేదని. ఇంత చక్కని శిల్పాలు చెక్కడంతో పేరుగాంచిన శిల్పులకు మంచి ప్రాధాన్యత ఉంది. పండుటాకు కథ బాగుంది.

అనుపోజు సత్యనాగరాజు,
రాజీవ్‌నగర్ కాలనీ,
విజయనగరం.

డైనోసార్ల వ్యాసం బావుంది

సెప్టెంబర్ 7న అట్టమీది కథ 'శీర్షికలో' సెలబ్రిటీ ఫొటోలు కోట్లు పలికే బేరాలు అంటూ ముఖచిత్రాలు బాగున్నాయి. మన అతిథిలో 'విజ్ఞానాన్ని పంచు దాం. ఉన్నతికి పాటుపడదాం' అంటున్న డి. నర్సింహారెడ్డి గారి మాటతో ఏకీ భవిస్తున్నాం. ఇలాంటి సమున్నత ఆశయాలతో ఎవరు కృషి చేసినా సమాజంలో మంచి గుర్తింపు వస్తుం దని ఆయన చెప్పిన తీరు బాగుంది. 'చూద్దామా'లో పవాపురి విశిష్టతను చాలా చక్కగా వివరించారు. విజ్ఞాన వీచికలో డైనోసార్లలో ఎన్ని రకాలు ఉన్నాయి. అవి ఎందుకు అంతరించి పోతాయా? ఎన్ని టన్నుల బరువుండేవి. మనకు తెలిసిన అతి పెద్ద డైనోసర్ ఏది, దాని పొడవెంత, మాంసా హారా, లేక శాఖాహారా, జలాశ యాల్లో సంతానోత్పత్తి ఎలా ఉత్పత్తి చేశాయి. వాటికి రక్షణ కవచాలు ఎలా ఉంటాయి. ఇవి భూమి మీద లేకుండా అంతరించి పోవడానికి కారణాలు ఏమిటి అన్న అంశాలను విజ్ఞానవీచికలో వెంకట్రావు గారు చాలా చక్కగా తెలియజేసినందుకు కృతజ్ఞతలు. ఓ మంచి పుస్తకంలో ఇడ్లీ- వడ- ఆకాశం అంటూ యండమూరి వీరేంద్రనాథ్ అనువదించిన పుస్తక సమీక్షను తెలకపల్లిరవి గారు చాలా చక్కగా వర్ణించారు. గొప్ప గొప్ప విజయాలు సాధించిన వారి వెనక అద్భుత రహస్యాలు వుంటాయను కోవడం పొరబాటే, గొప్పవాళ్లకు ఎంత దగ్గరగా వెళితే వారు కూడా సామాన్యులేనని అంతగా తెలుసుకుంటారన్న సూక్తి నిజమే. ఆరోగ్యం శీర్షికలో గుండె జబ్బుల గూర్చి చక్కగా వివరించారు.

కర్రా వరప్రసాద్,
యలమర్రు, కంద్రిక కృష్ణాజిల్లా.



డాక్టర్ అనూప్ కుమార్ గుప్త,
దంత వైద్య నిపుణులు,
మహబూబాబాద్, వరంగల్ జిల్లా.

నేటి ఆధునిక జీవనంలో - కాలంతో పాటు మనిషి పరుగెత్తాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎడతెరపి లేని పనులు, తీవ్రమైన మానసిక ఒత్తిడులకు గురికావడం, ఆహారపు అలవాట్లలో మార్పులు, చెడు వ్యసనాలు మొదలైన వాటి వల్ల ఈ తరం వారు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ముఖ్యంగా దంత సంరక్షణ కరువై దంతక్షయానికి గురవుతున్నారు.

దంతక్షయాన్ని నిర్లక్ష్యం చేస్తే అది రూట్ కెనాల్ చికిత్స చేయాల్సిన స్థితికి చేరుకునే అవకాశం ఉంది. దంత వైద్యంలో రూట్ కెనాల్ చికిత్స అంటే ఏమిటి? ఎవరికి ఏ పరిస్థితుల్లో ఈ చికిత్స అవసరమవుతుంది? అనే విషయాల మీద అందరూ తగిన అవగాహన కలిగివుండడం అవసరం.

దంతక్షయం రూట్ కెనాల్ చికిత్స

దంతాల మీద మనకు కనిపించే భాగాన్ని క్రౌన్ అని, దవడ ఎముక చిగుళ్లతో కప్పి ఉండే భాగాన్ని రూట్ అని వ్యవహరిస్తారు. క్రౌన్ భాగంలో మూడు పొరలుంటాయి.

బాహ్యపరంగా దళసరి, దృఢమైన పంటి రంగులోనే ఉండే పొరను ఎనామిల్ అంటారు. ఇది పైకి కనిపిస్తూ దంతాలను రక్షిస్తుంది. ఈ ఎనామిల్ పొర తరువాత ఉండే లేత పసుపు, గోధుమ రంగు కలిపిన మృదువైన పొరనే డెంటిన్ అంటారు. ఇది దంతాలకు, వేడి, చల్లదనం, తీపి తదితర స్పర్శలను తెలియజేస్తుంది. ఈ డెంటిన్ పొర తరువాత లోపల పల్ప్ (గుజ్జు) వుంటుంది. ఇది దంతాలకు సంబంధించిన నరాలను, రక్త సరఫరాలను అందజేస్తుంది.

చికిత్స

దంతక్షయంలో మొదటి, రెండవ పొరలైన ఎనామిల్, డెంటిన్‌లు దెబ్బతినడం వల్ల వాటికి రకరకాల ఫిల్లింగ్ పదార్థాలు, గాస్ అయినోమర్ వంటిది సిమెంట్ ద్వారా చికిత్స చేయవచ్చు.

దంతం పుచ్చి పోయినప్పుడు ఆ పుచ్చు ఇన్‌ఫెక్షన్ మూడవ పొర అయిన పల్ప్ దగ్గరకు చేరి ఆ రోగికి విపరీతమైన నొప్పి, బాధ కలుగుతాయి. ఈ దశను కూడా నిర్లక్ష్యం చేస్తే అది చీము పట్టి, వాపు వస్తుంది. వైద్య నిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలి. ఇదే రూట్‌కెనాల్ చికిత్స.

రూట్‌కెనాల్ చికిత్స గురించి...

రూట్‌కెనాల్ చికిత్స చేయించుకోవడానికి ఎన్ని రోజులు హాస్పిటల్‌కు రావాలి? ఎన్ని రోజులు ఉండాలి? ఆహారాన్ని మామూలుగానే తీసుకోవచ్చునా? ఈ చికిత్సలోని దంతాల ఫిల్లింగ్ నిలుస్తుందా? ఈ చికిత్సకు ప్రత్యామ్నాయంగా మరేదైనా చికిత్సలు ఉన్నాయా? అనేటువంటి సందేహాలు సాధారణంగా చాలా మందిలో కలుగుతూ ఉంటాయి. రూట్‌కెనాల్ చికిత్స వలన దంతాలను కాపాడుకోవచ్చు. అవి సక్రమంగా పనిచేసేట్లు చేసుకోవచ్చు. ఈ రూట్‌కెనాల్ చికిత్స ఏఏ సందర్భాలలో అవసరమవుతుందో పరిశీలిస్తే...

రూట్‌కెనాల్ చికిత్స ఎప్పుడు అవసరం?

- పల్ప్ కుళ్ళిపోయి పల్ప్ నెక్రోసిస్ అయినప్పుడు
- ఇన్‌ఫ్లమేటెడ్ పల్ప్ ఇన్‌ఫెక్షన్ కలిగినప్పుడు
- ఎక్యూట్ పెరిపికల్ పరిస్థితి ఏర్పడినప్పుడు
- దంతాలు చాలా తీవ్రంగా అరిగినప్పుడు
- ప్రమాదవశాత్తు దంతాలు విరిగిపోయినప్పుడు
- చిగుళ్ళకు సంబంధించిన కొన్ని వ్యాధులు కలిగినప్పుడు... దంతాల అమరిక సరిగ్గా లేకపోయినప్పుడు... ఈ కారణాలే కాకుండా, కొన్ని రకాల దంత చికిత్సల పర్యవసానంగానూ... కొన్ని రకాల దవడ ఎముకలకు సంబంధించిన నొప్పుల కారణంగానూ, దంతాలకు ఫిక్స్‌డ్ జెటూర్స్ కోసం ఎక్కువగా అరగదీసిన సందర్భాల్లో కూడా రూట్ కెనాల్ చికిత్స అవసరమవుతుంది.

ఎంత సమయం పడుతుంది?

దాదాపు పది సంవత్సరాల క్రితం ఈ రూట్ కెనాల్ చికిత్స కోసం కనీసం నాలుగు సార్లయినా డెంటల్ డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సి వచ్చేది. అంటే నాలుగు దశల సిట్టింగ్స్‌లో చికిత్స చేసేవారు. ఒక్కో సిట్టింగ్‌కూ కనీసం 45 నిమిషాల సమయం పట్టేది. విజియోగ్రాఫీ అనే విధానం ద్వారా రూట్‌కెనాల్‌లో ఓ వర్కింగ్ లెంగ్త్‌ను రూట్‌కెనాల్‌కు సంబంధించిన వివిధ దశల ఇమేజ్‌లను కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసుకుని, రోగికి ఆ తరువాత ఫాలో అప్ దశలలో ఉపయోగించుకోవచ్చు.

ఈ అధునాతన చికిత్సా విధానాలతో రూట్‌కెనాల్ చికిత్స చేయడం వలన ఫలితాల రేంజ్ ఎక్కువగా వుంటుంది. సులువుగా. చికిత్స నిర్వహించవచ్చు. తక్కువ సమయం పడుతుంది. క్రాస్ ఇన్‌ఫెక్షన్‌ను తగ్గించవచ్చు. రూట్‌ను ఫిట్ చేయడానికి అనువైన ఆకారంలోకి తీసుకువచ్చే అనుకూలత ఉంటుంది.

రూట్‌కెనాల్ చికిత్స తరువాత దంతం చాలా దళసరిగా ఉన్నా, దంతం పెచ్చులుగా విరిగే అవకాశాలుంటాయి. దీనిని నివారించటానికి పంటికి తొడుగులు వేసుకోవడం తప్పనిసరిగా పాటించాలి.

ఈ తొడుగులు దవడ ముందు భాగంలో అయితే సిరామిక్ క్రౌన్‌గా గానీ, డెంటల్ సిరామిక్ క్రౌన్స్‌గానీ, ఆక్రలిక్ క్రౌన్స్‌గానీ, దవడ దంతాలకయితే మెటల్ సిరామిక్, నికిల్ క్రోమియం క్రౌన్స్ అవసరమవుతాయి. నేటి అధునాతన చికిత్సా విధానాలతో రూట్ తెరవడానికి ఐదు నిమిషాలు, వర్కింగ్ లెంగ్త్ ఒక నిముషం, కెనాల్‌ను శుభ్రపరిచి, ఆకారంలోకి తీసుకురావడానికి 15 నుంచి 20 నిమిషాలు, కెనాల్‌లో ఫిల్లింగ్ చేయడానికి 10 నుంచి 15 నిమిషాలు, పంటిపై భాగంలో ఫిల్లింగ్‌కు 5 నిమిషాలు పడుతుంది. అంటే మొత్తం ఈ చికిత్స చేయడానికి 60 నిముషాలు చాలు. సరిగ్గా గంటలో రూట్‌కెనాల్ చికిత్సను పూర్తిగా నిర్వహించవచ్చు. దీని కోసం పేషెంట్ రెండుసార్లు డాక్టర్ దగ్గరకు వస్తే సరిపోతుంది. ఏ మాత్రం శ్రమ అనిపించదు. దంతక్షయానికి సంబంధించి ఏ చిన్న సమస్య తలెత్తినా తొలిదశలోనే సత్వరమే దంత వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఆలస్యం చేసే కొద్దీ సమస్య తీవ్రం కావడంతోపాటు ఇతరత్రా సమస్యలూ తలెత్తే అవకాశం ఉంది.

చూద్దామా...

ఎస్.వినయకుమార్

టవర్ ఆఫ్ లండన్





మ్యూజియం ముఖద్వారం

లండన్‌లోని సందర్శనీయ స్థలాల్లో టవర్ ఆఫ్ లండన్ ఒకటి. ఇక్కడే మన కోహినూర్ వజ్రాన్ని ప్రదర్శనకు ఉంచారు. టవర్ ఆఫ్ లండన్‌కు వెయ్యేళ్ల చరిత్ర ఉంది. ఇంగ్లండ్ రాజరికానికి ప్రత్యక్ష ఆనవాలు ఇది. అనేక మంది రాజులు ఇక్కడి నుండే పరిపాలన నిర్వహించారు. ఇందులోనే నివసించారు. అంతఃపురాలు, జైళ్లు, రాజ ప్రముఖుల నివాసాలు అన్నీ ఇందులో ఉన్నాయి. అసలీ టవర్ పూర్వ చరిత్ర ఏంటి? విశేషాలేంటి? వంటి అంశాలతో ఆసక్తికర కథనం మీ కోసం...



మ్యూజియం లోపలి భాగం

లండన్ టవర్‌కు దక్షిణం వైపున థేమ్స్ నది ప్రవహిస్తుంటుంది. కోట ప్రవేశ ద్వారం వద్ద ఇప్పటికీ పెద్ద కందకం ఉంది. ఈస్టు లండన్‌లో ఉండే టవర్ ఆఫ్ లండన్‌ను చేరుకోవడానికి అన్ని మార్గాలు ఉన్నాయి. సిటీ బస్సుల్లో, భూగర్భ రైలు మార్గం ద్వారా చేరుకోవచ్చు. అండర్‌గ్రౌండ్‌లోని టవర్ హిల్ స్టేషన్ పక్కనే ఉంటుంది. లండన్ నగరాన్ని సందర్శించే చాలా మంది యాత్రికులు లండన్ వే దగ్గర పెద్ద పడవ ఎక్కి థేమ్స్ నది ద్వారా టవర్ ఆఫ్ లండన్‌కు చేరుకొంటారు. ఈ అరగంట ప్రయాణంలో థేమ్స్‌కు ఆ ఒడ్డున ఈ ఒడ్డున అనేక ముఖ్యమైన చారిత్రాత్మక ప్రదేశాలు, భవనాలు కన్పిస్తాయి. ఆకాశ హర్మ్యాల మధ్య, పాతకాలం నాటి చిన్న థియేటర్ ఒకటి కన్పిస్తుంది. అదే షేక్స్పియర్ థియేటర్. దాన్ని భద్రంగా కాపాడుతూ వచ్చారు. ఆధునిక భవనాలతో పాటు వందల సంవత్సరాల క్రితం నిర్మితమైన పురాతన భవనాలు కూడా థేమ్స్ నది ఒడ్డున రెండు వైపులా కన్పిస్తాయి. లండన్ సందర్శన కోసం ప్రత్యేక బస్సులుంటాయి. ఆ బస్సు టికెట్ కొంటే 24 గంటల పాటు సందర్శన కోసం ఏర్పాటు చేసిన బస్సుల్లో ఎందులోనైనా తిరగవచ్చు. ఒక సందర్శనీయ స్థలం దగ్గర దిగి, సందర్శన పూర్తయ్యాక మరో బస్సు ఎక్కవచ్చు. మళ్లీ టికెట్ కొనక్కర్లేదు. పడవ ప్రయాణం కూడా ఆ టికెట్‌తోనే చేయవచ్చు. నేను కూడా అలాంటి టికెట్‌కొని లండన్ సందర్శించాను.

టవర్ బ్రిడ్జి

టవర్ ఆఫ్ లండన్ సమీపంలోనే టవర్ బ్రిడ్జ్ ఉంటుంది. ఎప్పుడూ చాలా రద్దీగా ఉంటుంది. లండన్ రేవుపట్టణం కాదు. సముద్రం దూరంగా ఉంటుంది. అయినప్పటికీ షిప్పులు థేమ్స్ నది ద్వారా లండన్‌లోకి రావచ్చు. మామూలు సమయంలో టవర్ బ్రిడ్జిపై వాహనాలు వెళ్తుంటాయి. ఓడ వచ్చినప్పుడు బ్రిడ్జి పైకి తెరుచుకుంటుంది. ఓడలు వెళ్లాక మధ్యలోంచి రెండు భాగాలుగా పైకి లేచిన వంతెన మామూలు స్థితికి వస్తుంది. వాహనాలు వంతెనపై తిరిగి రాకపోకలు సాగించవచ్చు. చాలా మంది ప్రయాణికులు వంతెన పైకి లేచే సన్నివేశం కోసం లండన్ టవర్ నుండి వంతెన వైపు చూస్తూ నిల్చుంటారు. మనలాంటి సందర్శకులకు అంతటి సమయం ఉండదు కనుక నేనా ప్రయత్నం చేయలేదు. ఈ వంతెనను 1886-1894 మధ్య నిర్మించారు. మన పురానాపుల్ అంతటి పాతది కాదన్నమాట. అయినేనేం దాదాపు 125 ఏళ్ల క్రితం నిర్మాణం మొదలెట్టిన ఈ వంతెన సాంకేతికంగా ఒక అద్భుతం.



బ్లడీ టవర్ లోపలి భాగం



టవర్ బ్రిడ్జి

బ్లడీ టవర్

టవర్ ఆఫ్ లండన్‌లో బ్లడీ టవర్ ఒక భాగం. చాలా రాజరికాల్లాగే ఇంగ్లండ్ రాజరిక చరిత్ర కూడా రక్తసిక్తమైందే. రాజులను, రాజుల వారసులను, ప్రత్యర్థులను మట్టుబెట్టిన సంఘటనలు ఇంగ్లండ్ చరిత్రలో ఎన్నో. అలాంటి హత్యలకు పన్నాగాలు పన్నింది బ్లడీ టవర్‌లోని చీకటి గదుల్లోనేనట. దానికి తోడు ముఖ్యమైన, రాజరికానికి ప్రమాదకరమైన వ్యక్తులను బ్లడీ టవర్‌లో ఖైదు చేసి ఉంచేవారు. కొందరికి టవర్‌లోనే శిక్షలు విధించారు. యువరాజు ఐదవ ఎడ్వర్డ్ హత్యకు అతని తమ్ముడు రిచర్డ్ 1483లో పథకం వేసింది బ్లడీ టవర్‌లోనే. ఈ హత్యలపై భిన్న కథనాలున్నాయి. మనకవి అక్కర్లేదు. ముగ్గురు మతాధికారులను 1555లో ఈ టవర్‌లో బంధించారు. వారికి మరణ శిక్ష విధించి సజీవంగా తగలబెట్టారు. బ్లడీ టవర్‌లో శిక్ష అనుభవించిన వారిలో ఒక ప్రముఖుడు సర్ వాల్టర్ రాల్హే (sir walter raleigh). ఇతను శాస్త్రజ్ఞుడు. 13 ఏళ్లపాటు ఇక్కడ ఖైదీగా ఉన్నారు. ఉప్పునీటి నుండి మంచినీటిని మార్చే డిస్టిల్లింగ్ ప్రక్రియను ఈయనే కనిపెట్టాడని ప్రతీతి. ఖైదులో ఉండగా ఆయన రాసిన "వాస్ట్ హిస్టరీ ఆఫ్ ది వరల్డ్" గ్రంథాన్ని 1614లో ముద్రించాడు. వాల్టర్ రాల్హేను వెస్ట్ మినిస్టర్ దగ్గర తలనరికి చంపారు. తలనరికి చంపడం, కోట గుమ్మాలకు హెచ్చరికలుగా వేలాడదీయటం, శరీరాన్ని ఖండాలుగా నరికి ఒక్కో అవయవాన్ని ఇంగ్లండులోని ఒక్కో ప్రాంతానికి ప్రదర్శనకోసం పంపడం ఇంగ్లండు రాజుల ప్రత్యేకత. లండన్‌లో అలాంటి శిక్షలు పొందిన ప్రముఖుల్లో విలియం వాలెస్ ఒకరు. వాలెస్ హీరోగా 'బ్రేవ్ హార్ట్' సినిమా రూపొందింది. అందులో మెల్ గిబ్సన్ హీరోగా నటించారు. కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ సినిమా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆడింది. విలియం వాలెస్‌ను స్కాట్‌లాండ్ వాసులు ఎంతగా అభిమానిస్తారో, ఆయన చరిత్ర ఏమిటో మరో సందర్భంలో చెప్పుకుందాం...

ఆయుధ ప్రదర్శన శాల

టవర్ ఆఫ్ లండన్‌లో ఒక ఆయుధ ప్రదర్శనశాల కూడా ఉంది. మధ్య యుగాలనుండి నుండి మొదలెట్టి 1914 వరకు ఉపయోగించిన ఆయుధాలను ఇక్కడ చూడవచ్చు. రాజదర్బార్లలో, క్రీడాపోటీల్లో, వేటల్లో ఉపయోగించిన ఆయుధాలను చూడవచ్చు. 15వ శతాబ్దం నుండి ఆయుధాల నిర్మాణంలో వచ్చిన మార్పును గమనించవచ్చు. విలువైన రాళ్లు, ముత్యాలు పొదిగిన ఆయుధాలూ ఉన్నాయి.

ట్రెయిటర్స్ గేట్

ట్రెయిటర్స్ గేట్ దక్షిణం వైపున ఉంటుంది. శత్రువులకు శిక్షలు విధించడానికి ఈ గేట్‌లో నుండే కోటలోపలికి వెళ్లేవారు 'ట్రెయిటర్' అంటే 'ద్రోహి' అని అర్థం. ట్రెయిటర్స్ గేట్ ఎదురుగా వేక్‌ఫీల్డు టవర్ ఉంది. దీన్ని 13వ శతాబ్దంలో నిర్మించారు. ఇందులో 1870 నుండి 1967వరకు రత్నఖచిత కిరీటాలను ఉంచారు. ఇక్కడి నుండి అంతఃపుర నివాసాలకు దారి ఉంది. ఈ రాజు నివాసాలను క్రామ్‌వెల్ ధ్వంసం చేశాడు. 1471లో ఆరవ హెన్రీ ఈ భవనంలోనే చనిపోయాడు. ఏటన్ కాలేజి, కింగ్స్ కాలేజి, కేంబ్రిడ్జిలను ఆరవ హెన్రీ స్థాపించాడు. డ్యూక్ ఆఫ్ గ్లుసెస్టర్ ఆదేశాల మేరకు హెన్రీని హత్య చేశారు. అనంతరం మూడవ రిచర్డ్ ఆయన సింహాసనమెక్కారు. బెల్ టవర్ (bell tower), బ్లడీ టవర్(మార్టిన్ టవర్), సాల్ట్ టవర్, క్వీన్ హౌస్ వంటి నిర్మాణాలెన్నో ఉన్నాయి. ఒక్కోదానిది ఒక్కో రక్తసిక్తమైన చరిత్ర. క్వీన్ హౌస్‌ను 1530లో అన్నా బోలెన్ అనే మహారాణి కోసం నిర్మించారు. ఆమె 18 రోజులు ఈ భవనంలో ఖైదీగా ఉంది. ఎనిమిదవ హెన్రీకి ఆమె రెండవ భార్య, మొదటి ఎలిజబెత్‌కు తల్లి. ఆమె శీలాన్ని శంకించి తల నరికారు. అప్పట్లో శిరచ్ఛేదం శిక్షలు అమలు జరపడానికి ఫ్రెంచినుండి మనుషులను తెచ్చుకునేవారట. ఫ్రెంచివారు తల నరకడంలో మంచి ప్రావీణ్యం చూపేవారట.

రత్నఖచిత కిరీటాలు, ఖడ్గాల ప్రదర్శన

వాటర్ లూ బారక్స్‌లో ఈ ప్రదర్శనశాల ఉంది. ఇక్కడే మనం కోహినూర్ వజ్రాన్ని చూడొచ్చు. కోహినూర్ అంటే ఉర్దూలో కాంతి పర్వతం (mountain of light) అని అర్థం. నిజంగానే ఇది అత్యంత కాంతివంతమైన వజ్రం. ఇక్కడ ప్రదర్శించే వజ్రాల్లో దీనిది రెండవ స్థానం. లండన్ టవర్‌లో ఎక్కడైనా ఫొటోలు తీసుకోవచ్చు. ఇక్కడ మాత్రం కుదరదు. వెబ్‌సైట్‌లోనూ, పుస్తకాల్లోనూ కోహినూర్ వజ్రం గల కిరీటం కన్పించదు.

మహారాణి

తల్లి

లండన్ బకింగ్‌హాం ప్యాలెస్



డిజిటల్ టవర్ బ్రిడ్జి



లండన్ బ్రిటీష్ మ్యూజియం



ట్రెయిటర్స్ గేట్

టవర్ ఆఫ్ లండన్ నిర్మాణం 1066లో ప్రారంభమైంది. రాజులు, రాణులు ఇక్కడ అప్పుడప్పుడు నివశించినప్పటికీ, ఎక్కువగా వెస్ట్ మినిస్టర్ దగ్గరి అద్భుత భవనాల్లో ఉండేందుకే ఇష్టపడేవారు. దుర్భేద్యమైన కోటగా లండన్ టవర్ ఉండేది. తర్వాతి కాలంలో రాజులపై తిరుగుబాటు చేసిన వారిని ఖైదు చేసి ఉంచడానికే ఈ ప్రదేశం ఉపయోగపడింది. 18వ శతాబ్దం వరకు పలువురు రాజులు ఈ కోటను మరింత దుర్భేద్యం చేయడానికి అనేక నిర్మాణాలు చేపట్టారు. రాజకీయ ఖైదీలకు మరణదండన విధించడానికి ముందు ఇక్కడ ఉంచేవారు. ఇంగ్లండ్ చరిత్రను చూస్తే ఇక్కడ ఖైదీలుగా ఉన్నవారే తమ కుట్రలు ఫలించి రాజులైన వారు, రాజ ప్రముఖులైన వారూ ఉన్నారు. అందుకని ఇక్కడి కావలిదార్లు ఖైదీలు ఎప్పుడు ఏ స్థానాలను అధిష్టిస్తారో తెలియదు కనుక ఖైదీలతో మంచిగా ఉండేందుకు ప్రయత్నించేవారట. రెండవ ప్రపంచ యుద్ధం సందర్భంగా ఈ టవర్ జర్మన్ బాంబు దాడులకు గురైంది. కొన్ని భాగాలు బాగా దెబ్బతిన్నాయి. ఆ కాలంలో రత్నఖచిత కిరీటాలను, విలువైన ఆభరణాలను అక్కణ్ణుంచి మరోచోటికి తరలించారు. రెండవ ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో జర్మన్ గూఢచారులను బంధించి ఇక్కడ ఖైదుచేసి ఉంచేవారు. టవర్ వెలుపల వారికి శిక్షలు అమలయ్యేవి. టవర్‌లో ఇప్పటికీ మనుషుల తలలు నరికే ఒక పెద్ద గొడ్డలి, ఇనుప వధ శిల కన్పిస్తుంది. 1941 లో ఇక్కడ చివరి మరణ శిక్ష అమలయ్యింది. జోసెఫ్ జాకోబ్ అనే జర్మన్‌కు ఇక్కడ శిక్ష విధించారు. అదే సంవత్సరం హిట్లర్ డెప్యూటీ అధికారి రుడాల్ఫ్ హెస్ కొంతకాలం ఇక్కడ ఖైదీగా ఉన్నాడు. ఇంగ్లండ్ రాజుల నాణాల తయారీ కర్మాగారంగా, సైనికుల శిబిరంగా కూడా ఈ ప్రదేశం ఉపయోగపడింది. టవర్‌లో ప్రతిరోజూ ఎర్రటి కోట్లు, కళ్లు కూడా మూసుకుపోయినట్లు ఉండే టోపీలు ధరించిన రాజ సైనికులు ఉదయం, సాయంకాలం వేళల్లో డ్యూటీలు మారేటప్పుడు కవాతు చేస్తుంటారు.ఇంతటి దుర్భేధ్యమైన కోటను 1381లో సాధారణ రైతులు, చేతి వృత్తులవారు, కార్మికులు ముట్టడించారు. పద్నాలుగేళ్ల వయస్సు పైబడి వారందరూ పన్ను చెల్లించాలన్న ఉత్తర్వులకు వ్యతిరేకంగా రైతుల న్యాయకత్వంలో తిరుగుబాటు చేశారు. నాలుగేళ్ల కాలంలో మూడవ సారి ఈ ఉత్తర్వు వెలువడేసరికి జనానికి మండిపోయింది. ఈ ఉత్తర్వులకు రాజస్థానంలోని కొందరు ప్రముఖులు కారణమని, వారి తలలు తమకు కావాలని టవర్‌పై పడ్డారు. ఒక మతాధికారిని పట్టుకొని తల నరికి చంపారు. రాజకుటుంబం, రాజప్రముఖులు టవర్ వదిలి పారిపోయారు. తాము రాజుకు వ్యతిరేకం కాదని, పన్ను ఉత్తర్వులకు కారణమైన వారిని మాత్రమే చంపుతామని ప్రకటించారు. అప్పటి రాజు మూడవ రిచర్డ్ పన్ను ఉపసంహరణకు హామీ ఇచ్చారు. ఇకనుండి తానే ప్రత్యేకంగా పరిపాలనా వ్యవహారాలను చూస్తానని హామీ ఇచ్చి శాంత పరిచారు. విచిత్రమేమిటంటే, ఆరాజుగారే 18 ఏళ్ల తర్వాత నాల్గవ హెన్రీ తిరుగుబాటుతో రాజ్యం కోల్పోయి అదే టవర్‌లో ఖైదీగా శిక్ష అనుభవించారు.

కిరీటంలో కోహినూర్‌ను పొదిగారు. కిరీటం మధ్య భాగంలో ఈ వజ్రం వింతవింత కాంతులీనుతూ కన్పిస్తుంది. దాని చుట్టూ మరిన్ని విలువైన వజ్రాలున్నాయి. అయినప్పటికీ కిరీటంలో వజ్రం ప్రముఖంగా కన్పిస్తుంది. కోహినూర్ వెనక ఒక మూఢ నమ్మకం ఉంది. ఎవరైనా మగవారి దగ్గర వజ్రం ఉంటే వారు నాశనం అవుతారట. మహిళ దగ్గర ఉంటే ఆ మహిళ రాజ్యమేలుతుందట. బహుశా అందుకేనేమో దీన్ని రాణిగారి తల్లి కిరీటంలో పొదిగారు. 1937లో ప్రస్తుత రాణి ఎలిజబెత్ తల్లి ఎలిజబెత్ పట్టాభిషేకం సందర్భంగా ఈ కిరీటం రూపొందించారు. వజ్రాలు, రూబీలు, ముత్యాలు తదితర అత్యంత విలువైన రాళ్లు పొదిగిన మరెన్నో కిరీటాలు, బంగారు ఖడ్గాలు, ప్రత్యేక సందర్భాల్లో రాజులు ధరించే దుస్తుల్లో, రాజ దండాల్లో పొదిగి ఉన్నాయి. పెద్ద పెద్ద బంగారు పళ్లాలు, చిన్న సైజు టబ్బుల్లాంటి బంగారు గిన్నెలు, బంగారు జగ్గులు, మగ్గులు, మరెన్నో బంగారు, వెండి పాత్రలు ఇక్కడ మిరుమిట్లు గొల్పుతుంటాయి. 'బ్రిటీష్ పాలకులు ప్రపంచాన్ని దోచి తెచ్చుకున్న సంపదంతా ఇక్కడ పెట్టుకున్నారా!' అన్నట్టు కన్పిస్తుంది ఆ ప్రదర్శనశాల. ప్రపంచంలోనే అత్యంత విలువైనదిగా భావించబడే వజ్రం ది ఫస్ట్ స్టార్ ఆఫ్ ఆఫ్రికాగా పేరొందిన కల్లినన్ (callinan) రాజదండానికి ఉన్న క్రాస్ మధ్యభాగంలో అమర్చారు. దీని బరువు 530 కేరట్లు. ఇంకా ఇక్కడ చారిత్రక స్టువర్ట్ సఫైర్, బ్లాక్ ప్రిన్సెస్ రూబి, క్వీన్ ఎలిజబెత్ పెర్ల్ వంటివి రాజకిరీటంలో ఉన్నాయి. ఈ చివరి కిరీటంలో 2688 వజ్రాలు, 17 సఫైర్లు, 11 ఎమరాల్డ్స్, 5 రూబీలు, 273 ముత్యాలు ఉన్నాయి. ఇంగ్లండ్ రాజులు ప్రత్యేక సందర్భాల్లో విలువైన రాళ్లను ఇతరుల నుండి సేకరించి కిరీటాల్లో, ఇతర ఆభరణాల్లో పొదిగేవారు. ఆ వేడుకలు పూర్తి కాగానే వజ్రాలను వాటి యజమానులకు తిరిగి ఇచ్చేవారు. ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పి ప్రపంచమంతటి నుండి వజ్రాలను సేకరించి కిరీటాల్లో, ఇతర ఆభరణాల్లో పొదగటం ప్రారంభించారు. అలా భారతదేశం నుండి సేకరించిందే కోహినూర్ వజ్రం. లండన్ సందర్శించే వారెవరూ ఈ ప్రదర్శన శాలను వదిలి పెట్టరు. ఇక్కడ మరో అంశం ప్రత్యేకంగా పేర్కొనాలి.

1642-49 మధ్య సాగిన అంతర్యుద్ధంలో పార్లమెంట్ ఆధిపత్యం సంపాదించింది. వెంటనే రాజరికాన్ని రద్దు చేశారు. లండన్ టవర్ కూడా పార్లమెంటేరియన్ల స్వాధీనంలోకి వచ్చింది. 1649లో అప్పటి రాజు మొదటి చార్లెస్‌కు పార్లమెంట్ మరణదండన విధించింది. ఆ తర్వాత రాజు ఆధీనంలోని విలువైన వస్తువులను అమ్మేశారు. కిరీటాలు, ఖడ్గాలు, విలువైన ఆభరణాలను కరగబోసి ఆ బంగారంతో నాణాలు చేయించారు. వజ్రాలను అమ్మేశారు. 1660లో మళ్లీ ఇంగ్లండ్ రాజకీయ వ్యవస్థ స్వాధీనంలోకి వచ్చింది. పాత మోడళ్లతో మళ్లీ కిరీటాలు, రాజదండాలు, ఇతర ఆభరణాలు చేయించారు.





బ్లడీ టవర్



టౌన్ హాల్

తెలుసుకుందామా...

శైలి

తల్లి వేపచెట్టు

"ఊరన్న తర్వాత ఊళ్లో మనుషులు, పశువులే కాదురా, ఊరి మధ్యన కనీసం ఓ వేప చెట్టైనా ఉండాలిరా" అనేది పెద్దల నానుడి. చెట్లకు వేపచెట్టు తల్లి లాంటిదని వేరుగా చెప్పక్కర్లేదు కదా!

"నేను ప్రస్తుతం సైన్యంలోని పదాతి, నావిక, వైమానిక, త్రివిధ దళాల అధిపతిని. కానీ ఏదైనా దేశానికి విపత్తు సంభవిస్తే త్రివిధ దళాలు మాత్రమే కాదు ధర్మమే అంతిమంగా దేశాన్ని రక్షిస్తుంది. అందువల్ల మనం ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది. ధర్మో రక్షిత రక్షితః" - అని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గతంలో ఒకానొక సందర్భంలో తనదైన శైలిలో ఉద్బోదించారు.

ధర్మం నైరూప్యం. కంటికి కన్పించదు. ఇప్పుడు ధర్మం స్థానంలో వృక్షం వచ్చింది. 'వృక్షో రక్షిత రక్షితః' అన్న సూక్తి నేడు మనకు అనేక చోట్ల దర్శనమిస్తోంది. చెట్టును మనం కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుంది. కాబట్టి మొక్కల్ని నాటే కార్యక్రమాన్ని చిన్నప్పటి నుండే బాలలకు ఓ ఉద్యమంలా అలవాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

"ఊరన్న తర్వాత ఊళ్లో మనుషులు, పశువులే కాదురా. ఊరి మధ్యన కనీసం ఓ వేప చెట్టైనా ఉండాలిరా" అనేది పెద్దల నానుడి. చెట్లకు వేపచెట్టు తల్లి లాంటిదని వేరుగా చెప్పక్కర్లేదు కదా!

మన వేపచెట్టు గ్రామీణ వైద్యంగా, అట్టడుగు ప్రజల ఆరాధ్యదైవంగా అనాదిగా జనజీవితంలో పెనవేసుకుపోయింది. వేపలో రోగ నిరోధక శక్తి అధికం. ఉదయాన్నే శ్రేష్టమైన వేపపుల్లతో దంత ధావనం చేయడం వల్ల నోటిలోని వ్యాధిక్రిములు నశించడంతో పాటు, ఆ ఊట వలన లోపలి అవయవాలకు రక్షణ కలుగుతుంది. అలాగే వేపగాలి అంటువ్యాధులు సోకకుండా నిరోధిస్తుంది. అందుకే అమ్మోరు, మశూచి వ్యాధులు సంక్రమించినపుడు గుమ్మాలకు పసుపు రాసి వేపాకు తోరణాలు కడతాం. రోగులను వేపాకులపైనే పడుకోపెడ్తాం. వేపాకు నూరి వేణ్ణీళ్లల్లో కలిపి స్నానం చేయిస్తాం. చాలామందికి ఇది అనుభవమే.

కాగా ఉగాది నెలలో రాత్రివేళ్లల్లో వేప పూల సువాసనలు ఆఘ్రాణిస్తుంటే కలిగే అనుభూతే చాలా చిత్రంగా ఉంటుంది కదూ.

ప్రస్తుతం రసాయనిక ఎరువుల వాడకానికి విరుద్ధంగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ముందుకొస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేపపిండికి, వేపనూనెకే కాదు, వేపాకు చెత్తకు కూడా గిరాకీ పెరుగుతున్నది. వేపవనాలు వెలుస్తున్నాయి. తక్షణ లాభార్జన కాకుండా దీర్ఘకాల మానవాళి ప్రయోజనాలను గమనంలో పెట్టుకుని కొందరు రైతులు వేపాకు సాగుకు ఉపక్రమిస్తున్నారు.

హెక్టారుకు రమారమి 150 చెట్లు పెంచుకోవచ్చు. వర్షాభావం అధికంగా ఉన్న వెనుకబడ్డ ప్రాంతాల్లో కొండ భూములపై కూడా వేపచెట్లు పెంచుకోవచ్చు. అనంతపురం జిల్లాల్లో రోడ్ల పక్కనే వేపవనాలు పుడ్తున్నాయి. వేపపళ్ల వ్యాపారం జోరందుకుంటున్నది.

4-5 ఏళ్లకే వేపచెట్టు కాపుకొస్తుంది. వందేళ్లు బతుకుతుంది. చిన్న చెట్టుకు 5 కిలోల పళ్లు వస్తే పెద్ద చెట్టుకు 50 కిలోల పళ్లు వస్తాయి. ఏప్రిల్ - జులై పళ్ల సీజన్. ప్రస్తుతం కిలో వేప పండ్ల ధర 1 రూపాయి. పండు పసిమి ఛాయకు వచ్చి చెట్టును కుదిపితే రాలే విధంగా ఉండాలి. కట్టెతో కొట్టకూడదు. ఉదయం పూటనే ఏరి గోనె సంచులతో, వెదురు బుట్టలతో తెచ్చుకోవాలి. ప్లాస్టిక్ పాలిథిన్ సంచులు వాడకూడదు. ఆ తర్వాత అ పళ్లను గోరు వెచ్చని నీటిలో ఒకరోజు నానబెట్టాలి. గోనె పరదాలతో నలిపి తోలు, గుజ్జుల నుండి గింజలను వేరు చేయాలి. గింజలను నీటితో శుభ్రంగా కడిగి ఆరుబయట ఎండబెట్టాలి. గింజలో 10-15 శాతం మించి తేమ ఉండకూడదు. అలాంటి గింజలనుండే ప్రాసెస్ చేసి వేపపిండిని, వేపనూనెను తయారు చేస్తారు.

వేప పిండి మంచి పుష్కలమైన శక్తి గల ఎరువుతో సమానం. 200 రకాల పురుగులను, తెగుళ్లను అరికడుతుంది. 20 శాతం యూరియాతో కలిపి వాడితే వరి, చెరుకు పంటలకు చెప్పలేని బలం వస్తుంది.

ఇక వేపనూనెకు ఔషధ గుణాలు ఎన్నెన్నో. మధుమేహ నివారణలో, మొల్లలు (పైల్స్) నిర్మూలనలో, ఉబ్బసాన్ని తగ్గించడంలో, చర్మ సౌందర్యాన్ని కాపాడటంలో ఇలా ఒకటేమిటి అనేక వ్యాధులకు తిరుగులేని చికిత్స వేప ఔషధం. క్వింటాల్ వేపగింజలకు 78 కిలోల పిండి, 20 కిలోల వేపనూనె లభ్యం అవుతాయి.

అందువల్ల తల్లి వేపచెట్టును మొక్కగానే మనం నాటుకుందాం. ❊

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

అమెరికన్ డేగ

జరిగినకథ

రోజుల తరబడి చర్చలు జరిగాయి. అయినా ఫలితం కనిపించలేదు. సమావేశాలు నిష్ప్రయోజనమని తెలిసిపోయింది. జేమ్స్ మెక్‌లాలిన్ సహాయం అర్థించాడు క్రూక్. ఇండియన్లను ఒక్కొక్కరిగా సంప్రదించి, తన మాట వినకపోతే ప్రభుత్వం ఎలాగూ లాక్కుంటుందని భయపెట్టి అమ్మటానికి ఒప్పించాలి (అంటే సంతకాలు చేయించాలి). సిట్టింగ్‌బుల్ ససేమిరా అన్నాడు. యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం 1868 నాటి ఒప్పందాన్ని రద్దు చేయటం వల్ల దాని ప్రతిష్ట దిగజారుతుందట. అటువంటి అగత్యం రాకుండా వుండాలంటే తాము సంతకాలు పెట్టాలట. ఇదెక్కడి వితండ వాదం?

(71వ భాగం)

మెక్‌లాలిన్ వైపు చూసి "సమావేశం గురించి సిట్టింగ్‌బుల్‌కు చెప్పలేదా?" అని ప్రశ్నించాడు క్రూక్.

"అందరికీ చెప్పాం సార్" అన్నాడు మెక్‌లాలిన్.

ఆ వెంటనే, జాన్ గ్రాస్, ఇతర చీఫ్‌లు సంతకాలు పెట్టడానికి ముందుకు వంగారు. అంతే కథ ముగిసింది. గ్రేట్ సియో రిజర్వేషన్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయింది. సిట్టింగ్‌బుల్ నిరాశగా వెనుదిరిగినప్పుడు ఒక పత్రికా విలేఖరి "దీని గురించి ఇండియన్ల స్పందన ఏంటి?" అని అడిగాడు.

"ఇండియన్లా? నేను తప్ప ఇక్కడ ఇండియన్లంటూ ఎవరూ మిగల్లేదు" అన్నాడు సిట్టింగ్‌బుల్. ఆ తర్వాత, కొద్ది కాలానికే, తెల్ల(వాళ్ల) సముద్రంలో చిన్న ద్వీపాలుగా మిగిలిపోయాయి సియో రిజర్వేషన్లు.

'డ్రైయింగ్ గ్రాస్ మూన్' (అక్టోబర్9, 1890)లో గ్రేట్ రిజర్వేషన్ చిన్న ముక్కలుగా విడిపోయిన ఏడాదికి - షెయెనీ రివర్ ఏజెన్సీ నుండి సిట్టింగ్‌బుల్‌ను చూడటానికి ఒక మిన్నెకాంజూ వచ్చాడు. అతని పేరు కికింగ్ బేర్. వొవొకా అనే పైయూట్ ప్రవక్త 'ఘోస్ట్ డాన్స్' అనే ఒక కొత్త మతాన్ని స్థాపించాడని వార్త మోసుకొచ్చాడు. కికింగ్ బేర్, అతని బావమరిది షార్ట్‌బుల్ ఇద్దరూ ప్రవక్త కోసం షైనింగ్ మౌంటెన్స్ దాకా వెళ్లి వచ్చారు. ఘోస్ట్‌డాన్స్ గురించి మరింత తెలుసుకోవటానికి కికింగ్ బేర్ కోసం కబురు పెట్టాడు సిట్టింగ్‌బుల్.

విశ్రాంతి తీసుకుని, తన వింత అనుభవాలన్నీ పూసగుచ్చినట్టు వివరించాడు కికింగ్ బేర్. ఈ లోకంలోకి రాబోతున్న ఇండియన్ల ఆత్మల్ని కలుసుకొమ్మని ఆదేశించించిందొక అదృశ్యవాణి. ఐరన్ హార్స్ (రైలు) ఎక్కి తనూ, షార్ట్ బుల్ మరో తొమ్మిదిమంది సూర్యుడస్తమించే చోటుదాకా ప్రయాణించారు. ఐరన్ హార్స్‌కదే చివరి మజిలీ. అక్కడ ఇద్దరు అపరిచిత ఇండియన్లిద్దరు తమను సోదరుల్లా ఆహ్వానించి బ్రెడ్డూ, మాంసం ఇచ్చారు. ఆ తర్వాత, తాము గుర్రాలెక్కి నాలుగు సూర్యుళ్లకాలం (నాలుగురోజులు) పరిగెత్తి, నెవాండాలోని పిరమిడ్ వద్దవున్న ఫిష్ ఈటర్స్ క్యాంప్‌కు చేరుకున్నారు.

ఈ ఫిష్ ఈటర్స్ (పైయూట్ తెగవాళ్లు) క్రీస్తు తిరిగి భూమి మీద అవతరించాడని చెప్పారు. "క్రీస్తే తమనక్కడికి రప్పించుకుని వుంటాడు" అన్నాడు కికింగ్ బేర్. ప్రవక్తను చూడటానికి వాళ్లు మళ్లీ యాత్ర చేసి వాటర్ లేక్ ఏజెన్సీ చేరుకున్నారు.

అక్కడ తాము మిగతా వందలాది ఇండియన్లతో కలిసి (అనేక భాషలు మాట్లాడే ఇండియన్లు అక్కడ చేరారు) రెండు రోజులు నిరీక్షించారు.

మూడవరోజు, సూర్యాస్త సమయానికి ముందు, క్రీస్తు దర్శనమిచ్చాడు. ఇండియన్లు ఒక మంట వెలిగించి, ఆ కాంతిలో మహాపురుషుణ్ణి చూసి తరించారు. మిషనరీల్లాగే, క్రీస్తు కూడా శ్వేతజాతీయుడేనని నమ్మాడు కికింగ్‌బేర్. కానీ ఈ మహాత్ముడు ఇండియన్లా కనిపించాడు. మరి కాసేపటికతడు తన భక్తులనుద్దేశించి ప్రసంగించాడు.

"నేను కోరినట్టుగా మీరంతా వచ్చారు. ఆనందంగా ఉంది. మరికాసేపట్లో, మరణించిన మీ బంధుమిత్రుల గురించి మాట్లాడతాను. నా పిల్లల్లారా, నేను చెప్పేవి జాగ్రత్తగా వినండి. నాట్యం ఎలా చెయ్యాలో నేర్పిస్తాను. మీరు నాలాగే నాట్యం చెయ్యాలి. కమాన్, రెడీ, ప్రారంభించండి. డాన్సు తర్వాత మళ్లీ మాట్లాడతాను" అంటూ నాట్యం ప్రారంభించాడతడు. అందరూ అతనితో కలిసి లయబద్ధంగా స్టెప్పులు వేశారు. నాట్యం చేస్తూ పాటలు పాడాడు క్రీస్తు. అదే డాన్స్ ఆఫ్ ఘోస్ట్. ఆ రాత్రంతా సాగింది.

మరుసటి ఉదయం ప్రవక్తకు సమీపంగా వెళ్లి, ఒంటిమీద శిలువ గాయాలున్నాయేమోనని పరీక్షించి చూశారు (గాయాలుంటాయని చెప్పారు కమిషనరీలు). ఒక చేతి మణికట్టు మీదా, మొహంమీదా గాయం మానిన గుర్తులు కనిపించాయి. అయితే మొకాసిన్స్ (కాళ్లకు కట్టుకునే రోళ్లు) వుండటంవల్ల కాలి గాయాలు చూడలేకపోయారు. రోజంతా మాట్లాడాడు ప్రవక్త. మొదట, భూమిని సృష్టించాడు దేవుడు. ఈ తర్వాత, భూమిమీదున్న మానవాళికి బోధ చేయమని క్రీస్తుని పంపాడు. కానీ తెల్లవాళ్లు అతణ్ణి నానారకాలుగా హింసించారు. ఒళ్లంతా గాయాలు చేశారు. అందువల్ల అతడు తిరిగి స్వర్గానికి వెళ్లిపోయాడు. ఇప్పుడు మళ్లీ ఇండియన్‌గా ఇక్కడ అవతరించాడు. ఆయన రక్షణలో ఈ దేశం మళ్లీ సుభిక్షంగా మారుతుంది.

వసంతకాలం నాటికి గడ్డి మోకాలంత ఎత్తు పెరిగినప్పుడు, భూమిని కొత్త మట్టిపొరలు కమ్మేస్తాయి. తెల్లవాళ్లందరూ వాటి కింద సమాధి అవుతారు. అప్పుడు ఎక్కడ చూసినా పచ్చదనమే. గలగలపారే సెలయేళ్లే. పళ్లు, పువ్వులతో ప్రకృతి పులకరిస్తుంది. బర్రెలు, అడవి గుర్రాల మందలు అంతటా తిరుగాడుతాయి. భూమిని మట్టిపొరలు కప్పేస్తున్నప్పుడు, ఘోస్ట్ డాన్స్ చేసిన ఇండియన్లను ఆకాశంలోకి లేపి, తర్వాత మళ్లీ భద్రంగా కిందికి దించుతారు. మరణించిన వాళ్ల పూర్వీకుల ప్రేతాలు మళ్లీ భూమి మీద సంచరిస్తాయి. అప్పుడీలోకంలో ఇండియన్లు మాత్రమే ఉంటారు.

వాటర్ లేక్‌లో కొన్నాళ్లు గడిపి కికింగ్‌బేర్, మిత్రులు ఘోస్ట్ డాన్స్ నేర్చుకున్నారు. ఆతర్వాత, గుర్రాల మీద స్వారీ చేసి రైలు మార్గం చురుకున్నారు. ప్రవక్త గాలిలో తేలుతూ తమ వెంటే వచ్చి కొత్త పాటలూ, కొత్త డాన్సులూ నేర్పించాడు. ఆ తర్వాత, వాళ్లనక్కడే వదిలి, అందరికీ డాన్సు నేర్పించమని చెప్పాడు. వచ్చే శీతాకాలంలో పునరుద్ధానం జరుగుతుంది. అప్పుడు ప్రేతాత్మల్ని వెంట తీసుకొస్తాడు ప్రవక్త.

దకోటా చేరుకుని, షెయెనీ రివర్‌వద్ద కొత్త డాన్సు ప్రారంభించాడు కికింగ్‌బేర్. షార్ట్‌బుల్ దాన్ని రోజ్‌బడ్ వద్దా, ఇతరులు పైన్‌రిడ్జ్ ఏజెన్సీలోనూ కొనసాగించారు. "బిగ్‌ఫుట్ దళంలోఉన్న మిన్నెకాంజూలలో ఎక్కువమంది భర్తల్ని పోగొట్టుకున్న స్త్రీలే. లాంగ్‌హెయిర్, త్రీస్టార్స్, బేర్‌కోట్‌లతో జరిగిన యుద్ధాల్లో మరణించారందరూ. ఈ స్త్రీలు అలసి స్పృహ కోల్పోయేదాకా డాన్స్ చేశారు. కనీసం అలాగైనా తమవాళ్లు తరిగి వస్తారని ఆశ" అని చెప్పాడు కికింగ్‌బేర్.

కికింగ్‌బేర్ చెప్పిందంతా ఓపికగా విన్నాడు సిట్టింగ్‌బుల్. కానీ చచ్చిన వాళ్లు మళ్లీ బతుకుతారంటే మాత్రం నమ్మలేదు. కానీ ప్రవక్త గురించి ఇక్కడ అందరికీ తెలిసిపోయింది. డాన్సు చెయ్యకపోతే. పునరుత్థానం రోజున ప్రవక్త తమను ఆదుకోడేమోనని భయం పట్టుకుంది వాళ్లకు. ఘోస్ట్ డాన్స్ నేర్చుకోవటానికి కూడా అభ్యంతరం వుండకూడదు. కానీ, కొన్ని ఏజెన్సీలలో సైనికులు వచ్చి దీన్ని అడ్డుకుంటున్నారని తెలిసింది. వాళ్లక్కడికి వచ్చి తన వాళ్ల మీద తుపాకులు పేల్చడం అతనికి ఇష్టంలేదు. "ప్రవక్త ఇచ్చిన పవిత్ర వస్త్రాలు - మంత్ర చిహ్నాలున్న ఘోస్ట్ షర్టులు ధరిస్తే ఎవరూ మనకు హాని తలపెట్టలేరు" అని చెప్పాడు కికింగ్‌బేర్. ఘోస్ట్ షర్ట్‌లు సైనికుల తూటాలను కూడా ఆపగలవు!

సందేహిస్తూనే, కికింగ్‌బేర్‌ను స్టాండింగ్‌బేర్‌లో మరికొన్నాళ్లుండి అందరికీ ఘోస్ట్ డాన్స్ నేర్పించమని కోరాడు. అది "మూన్ ఆఫ్ ఫాలింగ్ లీవ్స్" ఋతువు. ఇండియన్ రిజర్వేషన్లన్నింటా ఘోస్ట్ డాన్స్ దావానంలా వ్యాపించింది. ఈ అనూహ్య పరిణామానికి విస్తుపోయిన ఇండియన్ బ్యూరో ఇన్‌స్పెక్టర్లు, దకోటా నుండి ఆ రోజున దాకా వున్న సైనికాధికారులు, ఇండియన్ టెరిటరీ నుండి నెవాడా దాకా పర్యవేక్షణ బాధ్యతల్లో వున్న

దకోటా చేరుకుని, షయెనీ రివర్‌వద్ద కొత్త డాన్సు ప్రారంభించాడు కికింగ్‌బేర్. షార్ట్‌బుల్ దాన్ని రోజ్‌బడ్ వద్దా, ఇతరులు పైన్‌రిడ్జ్ ఏజెన్సీలోనూ కొనసాగించారు. "బిగ్‌ఫుట్ దళంలోఉన్న మిన్నెకాంజూలలో ఎక్కువమంది భర్తల్ని పోగొట్టుకున్న స్త్రీలే. లాంగ్‌హెయిర్, త్రీస్టార్స్, బేర్‌కోట్‌లతో జరిగిన యుద్ధాల్లో మరణించారందరూ. ఈ స్త్రీలు అలసి స్పృహ కోల్పోయేదాకా డాన్స్ చేశారు. కనీసం అలాగైనా తమవాళ్లు తరిగి వస్తారని ఆశ" అని చెప్పాడు కికింగ్‌బేర్.

ఇతరులు ఏజెన్సీలలో ప్రవేశించిన కొత్త ఆచారమేమిటో తెలుసుకోవటానికి తీవ్రంగా ప్రయత్నించారు. ఆకురాలు కాలం నాటికి అధికారికంగా ఆదేశాలు వచ్చాయి. స్టాప్ ది ఘోస్ట్ డాన్స్!

"నాగరికత నేర్పించాలని మేం ప్రయత్నిస్తుంటే ఇంత ప్రమాదకరమైన మతాచారాలను వాళ్ళ మీద రుద్దుతున్నారు. కొందరు" అంటూ వాపోయాడు వైట్‌హెయిర్ మెక్‌లాలిన్. అతడు కాథలిక్ సంప్రదాయాన్ని పాటిస్తాడు. అయినా ఘోస్ట్ డాన్స్ పూర్తిగా క్రైస్తవ మత సమ్మతమేనని గుర్తించలేకపోయాడు. ఆచారాల్లో కొద్దిగా తేడా వుందేమోగాని, చర్చి నియమాలను అనుసరించే జరిగిందది.

"మీరెవరికీ హాని తలపెట్టవద్దు. యుద్ధం చెయ్యకూడదు. సద్వర్తన అలవర్చుకోవాలి." అని బోధించాడు. ప్రవక్త. అహింసా, ప్రేమా, సౌభ్రాతృత్వం, నాట్యం, గానం మాత్రమే ప్రచారం చేశాడతడు.

పునరుత్థాన సమయంలో అందర్నీ రక్షిస్తానని కూడా అభయమిచ్చాడు.

కాని ఇండియన్లు తమను తాము మరచి డాన్సు చేశారు.

ఏజెంట్లు భయపడ్డారు. దీన్ని తక్షణం ఆపమని సైనికులను ఆదేశించారు.

సిట్టింగ్‌బేర్ వచ్చి వారం రోజులైంది. అతణ్ణి స్టాండింగ్ రాక్ నుండి పంపించి వెయ్యమని ఓ డజను మంది ఇండియన్ పోలీసులను పురమాయించాడు. మెక్‌లాలిన్. కాని కింగ్‌బేర్ 'పవిత్రత' చూసి వాళ్ళు బెదిరి మెక్‌లాలిన్ అలా ఆదేశించాడని సిట్టింగ్‌బుల్‌కు మాత్రమే చెప్పగలిగారు. అలాంటి ఆదేశాల్ని లెక్కచేసేది లేదన్నాడు సిట్టింగ్‌బుల్. అక్టోబర్ 16 నాడు మరింత ఎక్కువ మంది పోలీసులు వచ్చి కికింగ్‌బేర్‌ను రిజర్వేషన్ నుండి తరిమేశారు.

మరుసటి రోజు, స్టాండింగ్ రాక్‌ను పట్టే నిజమైన పీడ (ఘోస్ట్‌డాన్స్ కాదు) సిట్టింగ్ బుల్ మాత్రమేనని కమిషనర్లకు సమాచారం పంపాడు మెక్‌లాలిన్. అతణ్ణి తక్షణమే అరెస్టు చేసి రిజర్వేషన్‌లో కాక, మిలిటరీ జైలులో బంధించాలి. కమిషనర్, సెక్రటరీ ఆఫ్ వార్‌ను సంప్రదించాడు. మెక్‌లాలిన్ సూచన అమలు చేస్తే, అక్కడి పరిస్థితి మరింత దిగజారుతుందని నిర్ణయానికి వచ్చారిద్దరూ.

నవంబర్ మధ్యనాటికి సియో రిజర్వేషన్లలో ఘోస్ట్ డ్యాన్స్ తప్ప మరే కార్యక్రమానికి పంపించలేదు. స్కూళ్లలో పిల్లలు లేరు. దుకాణాలలో అమ్మటానికి కొనటానికి మనుషుల్లేరు.

పొలం పనులు మూలబడ్డాయి. ఈ పరిస్థితి చూసి హైరానా చెందిన పైన్‌రిడ్జ్ ఏజెంట్, "మంచు కురుస్తున్నా ఇండియన్లు డాన్సు చేస్తూనే వున్నారు. వాళ్ళకు పిచ్చి పట్టిందేమోనని అనుమానంగా వుంది. మాకు రక్షణ కావాలి. అర్జెంటుగా నాయకులను అరెస్టు చేసి, దూరంగా తరలించి, పరిస్థితి మెరుగుపడటానికి చర్యలు తీసుకోవాలి. తక్షణమే". అంటూ వాషింగ్టన్‌కు టెలిగ్రాం పంపాడు.

తన 'విశ్వాసు'లందరినీ తీసుకొని షార్ట్‌బుల్, వైట్ రివర్ వద్దవున్న బాడ్‌లాండ్స్‌కు చేరుకున్నాడు. డాన్సర్ల సంఖ్య మూడు వేలు దాటింది. ఘోస్ట్ షర్టులు ధరించి, ఎముకలు కొరికే చలిలో, రాత్రంతా నాట్యం చేశారు ఇండియన్లు. సైనికులు వచ్చినా ఏం భయపడనక్కర్లేదని ప్రభోదించాడు షార్ట్‌బుల్. "వాళ్ళ గుర్రాలు నేలలో కూరుకు పోతాయి. కిందికి దిగిన సైనికుల్ని కూడా భూమి మింగేస్తుంది".

షెయెనీ రివర్ వద్ద బిగ్‌ఫుట్ దళంలో ఆరు వందల మంది వున్నారు. అందరూ వితంతువులే. ఏజెంట్ కలగుచేసుకోవటానికి ప్రయత్నించాడు. డాన్సర్లను డీప్‌క్రీక్ వద్ద వున్న ఒక పవిత్రస్థలానికి తీసుకెళ్లారు.

ఘోస్ట్ డాన్సర్లలో అల్లర్లను సృష్టిస్తున్న వాళ్ళ జాబితా పంపమని నవంబర్ 20 నాడు ఏజెంట్లకు టెలిగ్రామ్‌లు పంపింది. వాషింగ్టన్‌లోని ఇండియన్ బ్యూరో.

ఇంకా వుంది....

సుమన్, చెన్నై.

సినీ రంగంలో రచయితగా, దర్శకుడిగా వివిధ విభాగాలలో ప్రావీణ్యం కలిగిన వారు కొందరే ఉంటారు. ఆ కోవకు చెందిన వారిలో గొల్లపూడి మారుతీరావు ఒకరని చెప్పకోవచ్చు. చెన్నైలోని ఆయన గృహంలో తన జీవితానుభవాలను 'ప్రజాశక్తి'తో ముచ్చటించారు. నటుడిగా పాపులారిటీ లభించగా, రచయితగా మానసిక తృప్తి లభించిందంటున్న నటుడు, రచయిత **గొల్లపూడి మారుతీరావు** చెప్తోన్న ముచ్చట్లు ఈ వారం మీకోసం ప్రత్యేకం...

రచయితగా తృప్తి చెందా

స్వస్థలం, విద్యాభ్యాసం

మా స్వస్థలం విజయనగరం. 1939, ఏప్రిల్, 14న జన్మించాను. విజయనగరంలోని అమ్మమ్మ, తాతయ్య వద్ద అక్షరాభ్యాసం జరిగింది. మా నాన్నగారి ఉద్యోగ రీత్యా విశాఖపట్నంలో విద్య కొనసాగింది. జార్జి పాఠశాలలో ప్రాథమిక విద్య, సివిఎం హైస్కూలులో 10వ తరగతి వరకు, ఎవిఎన్ కళాశాలలో ఇంటర్, ఆంధ్రా యూనివర్శిటీ నుండి డిగ్రీ పొందాను.

ఉద్యోగ అవకాశాలు

డిగ్రీ అనంతరం 1959లో ఆంధ్రప్రభ పత్రిక విజయవాడలో సబ్ ఎడిటర్‌గా ఉద్యోగం పొందాను. అప్పట్లో నీలంరాజు వెంకటశేషయ్య గారు ఎడిటర్‌గా ఉండేవారు. 1960లో చిత్తూరు ఎడిషన్ ఏర్పాటుతో అక్కడకు బదిలీపై వెళ్లాను. 1963లో ఆలిండియా రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగం లభించింది.

సినీ ప్రవేశం

ఆల్‌ఇండియా రేడియోలో పనిచేస్తున్నప్పుడు దర్శకుడు దుక్కిపాటి మధుసూదనరావు కలిశారు. ఆయన ప్రోత్సాహంతో 'డాక్టర్ చక్రవర్తి' సినిమాకు స్క్రీన్‌ప్లే రాశాను. ఈ చిత్రానికి కో డైరెక్టర్ కె. విశ్వనాథ్. ఈ సినిమా తర్వాత కె విశ్వనాథ్ దర్శకత్వం వహించిన 'ఆత్మ గౌరవం' చిత్రానికి కథ, మాటలు రాశాను. అప్పటి నుండి సుమారు 85 చిత్రాలకు పైగా కథ, మాటలు రాశాను. 1982లో కోడి రామకృష్ణ దర్శకత్వంలో 'ఇంట్లో రామయ్య, వీధిలో కృష్ణయ్య' చిత్రంలో నటుడిగా కూడా ప్రవేశం లభించింది. 25 సంవత్సరాల కాలంలో నటుడిగా 250 చిత్రాలలో చేశాను. ఆ సమయంలో వెసులుబాటు లేకపోవడంతో రచనను తగ్గించాను. అనంతరం జెమిని, ఈ టీవీలో జరిగిన కార్యక్రమాలకు యాంకరింగ్ చేశాను. పలు టీవీ సీరియల్స్‌లో చేశాను. తాజాగా ఆదిత్య దర్శకత్వంలో 'రెయిన్ బో' చిత్రం విడుదల కావలసి ఉంది.

ఇతర రచనలు

సినీ చిత్రాలకు కథలు, మాటలే కాక 25 నాటకాలతో కూడిన సంపుటి, జీవన కాలం, బాల సాహిత్యం, కథలు, నాటకాలు, ఎలిజీలు, వ్యాసాలతో కూడిన సంపుటిలు ప్రచురితం అయ్యాయి. 'సాయంకాలం అయ్యింది' నవల బాగా ప్రజాదరణ పొందింది. 500 పేజీల ఆత్మకథ (అమ్మ కడుపు చల్లగా) రాసుకున్నాను.

పొందిన అవార్డులు

రచయితగా, మాటల రచయితగా 5 నంది అవార్డులు పొందాను. ఇవిగాక పలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు కూడా అందుకున్నాను.

దర్శకుడిగా

దర్శకత్వం చేయాలనే ఆలోచన రాలేదు. కాని 1992లో మాకు అత్యంత బాధాకరమైన సంఘటన జరిగిన విషయం తెలిసిందే. మా అబ్బాయి గొల్లపూడి శ్రీనివాస్ దర్శకుడిగా పరిచయమయి తొలి చిత్రంగా 'ప్రేమ పుస్తకం' నిర్మించారు. సినిమా ప్రారంభించిన 9 రోజుల అనంతరం సముద్రపు ఒడ్డున దృశ్య చిత్రీకరణలో దుర్మరణం పాలయ్యారు. ఆ చిత్రానికి నేను దర్శకత్వం వహించి పూర్తి చేశాను. ఆ చిత్రానికి అవార్డు కూడా వచ్చింది.

ప్రస్తుత సినిమాలు

ప్రేక్షకులను ఆకర్షించాలనే దృష్టిలో ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే కళాత్మక చిత్రాలు తగ్గాయి.

నచ్చిన పుస్తకం

చార్లీచాప్లిన్ ఆటోబయోగ్రఫీ

నటులు- రాజకీయాలు

ప్రతిభ, సామర్థ్యం ఉంటే ఎవరైనా రావచ్చు. ఆక్షేపణ లేదు. రాజకీయాలలోకి రావాలనే ఆలోచన లేదు.

ప్రస్తుత పరిస్థితి

వ్యాపారరీత్యా మా అబ్బాయిలు ఇక్కడే స్థిరపడ్డారు. మనవళ్లు, మనవరాళ్లతో ఆనందంగా కాలం గడుపుతున్నాను. పలు పత్రికలకు వ్యాసాలు రాస్తున్నాను. అవకాశం వస్తే సినిమాలు చేస్తాను. నేను రచించిన ప్రతులు కావాలంటే నెంబర్ 8, శారదాంబాళ్ స్ట్రీట్, టి నగర్, చెన్నై -17 అనే చిరునామాను సంప్రదించి పొందవచ్చు.

*

చికెన్ నూడుల్స్ బిర్యానీ

కావలసిన పదార్థాలు

చికెన్ : అర కిలో, పెరుగు : అర గ్లాసు
నూనె: 100 గ్రాములు, నెయ్యి: 1 స్పూన్
బంగాళదుంపలు: 3, నీళ్ళు: రెండు గ్లాసులు
నూడుల్స్: 120 గ్రాములు, ఉల్లిపాయలు: రెండు
దాల్చిన చెక్క : 1

తయారు చేసే విధానం

చికెన్‌ను శుభ్రం చేసి ముక్కలు కొయ్యాలి. గరంమసాలా పొడి, ఉప్పు కలిపి చికెన్ ముక్కల్లో కలపాలి. బంగాళదుంపలను పల్చగా పొరలుగా కొయ్యాలి. బాండీలో నూనె, నెయ్యి కలిపి కాచి యాలకులు, లవంగాలు, దాల్చిన చెక్క చికెన్ ముక్కలు వేసి వేపాలి. బంగాళదుంప పొరలు, పచ్చి నూడిల్స్ ఒకసారిగా వేపాలి. నీళ్ళు పోసి గంట సేపు ఉడికించి, ఉల్లిముక్కలు వెయ్యాలి. వీటిని బిర్యానీలో కలపాలి.



దోసకాయ ఉప్పుచేప కూర

కావలసిన పదార్థాలు

ఉప్పు చేప: అర కిలో , కారం: 25 గ్రాములు
కొత్తిమీర: ఒక కట్ట, ఉప్పు: సరిపడా
దోసకాయలు : రెండు, ఉల్లిపాయలు: ఆరు
పచ్చిమిర్చి: 100 గ్రాములు

తయారు చేసే విధానం

ఉప్పు చేపని శుభ్రం చేసి ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఉల్లిపాయలు, పచ్చి మిర్చి ముక్కలుగా కోసుకోవాలి. దోసకాయను చెక్కుతీసి ముక్కలు కోసుకొని ఉంచుకోవాలి. ఒక బాండీలో నూనె పోసి బాగా కాగాక చేప ముక్కల్ని వేయించాలి. బాగా వేగాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, దోసకాయ ముక్కలు వేయాలి. అన్నీ పూర్తిగా ఉడికాక కొత్తిమీర తురుము చల్లుకొని

బ్రెడ్ బాల్స్

కావలసిన పదార్థాలు

బ్రెడ్ ప్యాకెట్ :1, బంగాళదుంపలు-4, ఉల్లి తరుగు: అరకప్పు, పచ్చిమిర్చి పేస్టు: 1 1/2 చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద: 1 చెంచా, పసుపు: చిటికెడు, గరంమసాలా: 1 చెంచా, నూనె: 3 కప్పులు, ఉప్పు: సరిపడా

తయారు చేసే విధానం

బ్రెడ్ ముక్కలను నీళ్లలో తడిపి అరచేతిలో ఉంచి వత్తితే నీరంతా పోతుంది. వీటిని మిక్సీలో వేసి పేస్టులా చేసుకొని పక్కన పెట్టాలి. బంగాళదుంపలను ఉడికించి తొక్కు తీసి కచ్చపచ్చగా మెదిపి ఉంచాలి. పాన్‌లో మూడు చెంచాల నూనె వేడి చేసి దాంట్లో ఉల్లి తరుగు వేసి వేపాలి. వీటికి పచ్చిమిర్చి ముద్ద, అల్లం వెల్లుల్లి ముద్దవేసి మరో నిమిషం వేపుకోవాలి. దీనికి బంగాళదుంప మిశ్రమం జత చేసి బాగా మిక్స్ చేయాలి. ఉప్పు, పసుపు, గరం మసాలా కూడా జత చేసి చెమ్మదనమంతా పోయేలా కలిపి వేపుకోవాలి. దీన్ని బాగా చల్లారనివ్వాలి. తరువాత ఈ మిశ్రమంతో చిన్న ఉండలు చేసుకోవాలి. పాన్‌లో మూడు కప్పుల నూనె పోసి కాగిన తర్వాత బంగాళదుంప బాల్స్‌ని బ్రెడ్ పేస్టులో ముంచి నూనెలో వేసి 1 నిమిషం సన్నని మంట మీద ఉడికించి తరువాత మీడియం మంటపై ఎర్రగా వేపాలి. తర్వాత ఒక ప్లేటులో ఉంచి టొమోటా సాస్‌తో వేడిగా వడ్డించాలి.

లెమన్ ఎగ్‌రైస్

కావలసిన పదార్థాలు

బియ్యం: ఒక కేజీ, నిమ్మకాయ: 8 పెద్దవి
ఎండుమిర్చి: ఆరు, మినపప్పు: 25 గ్రాములు
జీలకర్ర: 25 గ్రాములు, నూనె: 250 గ్రాములు
ఉప్పు : రుచికి సరిపడ, ఆవాలు: 25 గ్రాములు,
కరివేపాకు: సరిపడా

తయారుచేసే విధానం

కిలో బియ్యాన్ని మామూలుగా అన్నానికి పెట్టినట్లు కడిగి పెట్టుకోవాలి. ఒక వెడల్పాటి గిన్నెలో నూనె పోసి బాగా కాగాక దినుసులన్నీ అందులో వేయాలి. గుడ్లు కొట్టి అందులో పోయాలి. అవి కొంచెం వేగాక కడిగి పెట్టుకున్న బియ్యాన్ని, సరిపడా నీళ్లు పోయాలి. అన్నం ఉడికాక దింపేయాలి. అన్నాన్ని ఒక పెద్ద పళ్లెంలో వేసుకొని, నిమ్మరసం, పసుపు, ఉప్పు వేసి పులిహోరలాగా కలుపుకోవాలి. మంచి వాసనగా వుండి బాగా రుచిగా ఉంటుంది.

తేడాగా ఉన్నదేది?

చిన్నారులూ.. ఇక్కడ పంది పిల్లల బొమ్మలు చూశారుగా! వాటిలో ఒకటి మాత్రం వేరుగా ఉంది. దానిని గుర్తించి సున్నా చుట్టండి.



జవాబు : రెండో బొమ్మ



జత చేద్దాం

హాయ్... ఇక్కడ కొన్ని అరటిపండ్ల గుత్తులు ఉన్నాయి. కొన్ని నెంబర్లు కూడా ఉన్నాయి. చూశారుగా. మీరు ఏం చేయాలంటే ఏ నెంబర్ దగ్గర ఏ అరటిపండ్ల గుత్తి ఉండాలో చూసి వాటిని జత చేయడమే. చేసేస్తారుగా.

కనిపెట్టండి

హాలో నేస్తాలూ... ఇక్కడ చతురస్రాలు, త్రిభుజాలు, వృత్తాలు, అండాకృతులు, డైమండ్‌లు ఉన్నాయి. మీరేం చేయాలంటే వాటిని ఇంగ్లీషులో పక్కనున్న బాక్సులో గుర్తించాలి. అయితే ఈ పేర్లు అడ్డంగా, నిలువుగా ఎలాగైనా ఉండొచ్చు. మీరు వాటిని గుర్తించి సున్నా చుట్టాలి.

T	R	I	A	Q	L	O	P
R	C	D	A	U	I	T	C
F	C	I	R	C	L	E	X
L	T	A	S	J	H	U	S
P	S	M	G	R	E	A	Q
I	R	O	V	A	L	W	U
A	L	N	T	G	X	J	A
Y	V	D	O	P	E	A	R
T	R	I	A	N	G	L	E





దారి చెప్తామా

హాయ్ ఫ్రెండ్స్! ఈ పాముకి బాగా ఆకలేసి కిందున్న ఎలుక దగ్గరికి వెళ్లాలని ప్రయత్నిస్తోంది. కానీ దారి తెలియక తికమక పడ్తోంది. సాయం చేసి దారి చెప్తామా. 'పాపం ఎలుక' అనిపిస్తోందా. బొమ్మలోనే కాబట్టి ఎలుకకేం కాదు. దారి చెప్తామే.

బాలనేస్తాలు



బత్తుల తిరునాథ్, 7వ తరగతి,
గీతాంజలి స్కూల్, పొదిలి, ప్రకాశం.



డి. శివనాగ మల్లేశ్వరరావు, 7వ తరగతి,
ప్రగతి బాల విద్యాలయం,
సుందరయ్య నగర్, తాడేపల్లి.

తేడాలు ఏవోచ్

పిల్లలూ! ఈ రెండు బొమ్మల్లో ఐదు తేడాలు ఉన్నాయర్రా.
మరి ఆ తేడాలేంటో చిటికెలో చెప్పాలి.



జవాబు: మిస్సయిన కొబ్బరి ఆకు,
పెద్ద టైరులోని సీల, పెద్ద టైరు పక్కన స్టాండ్,
వాహనం వెనుక వున్న చిన్న కుప్ప, క్యాబ్‌లో పెద్ద
టైరు పైన మిస్సయిన అద్దం.

ఎవరు కనిపించారు?

పిడుగులూ.... ఇక్కడ బొమ్మలో పెద్ద పెద్ద మీసాలున్న మనిషి కనిపిస్తున్నాడు కదా. కానీ దీన్లో మరో బొమ్మ కూడా దాగుంది. బాగా పరిశీలించి చూచి ఆ రెండో బొమ్మేదో మీరే చెప్పండి.

జవాబు: దిగాలుగా ఉన్న అమ్మాయి కనిపించిందా.

బి. బసవపున్నయ్య

మలేసియాలో... ఎన్నెన్నో అందాలు...

చల్లని
బీచ్ గాలులకు వీడ్కోలు, పండ్ల
తోటలకు టాటా, ఎత్తైన టవర్లకు గుడ్‌బై.
జంతుశాలలకు, పక్షుల కిలాకిలారావాలకు అక్వేరి
యాలకు, పుత్రజయకు...ముఖ్యంగా ప్రశాంత వాతావర ణానికి
సెలవు చెప్పి భారతదేశానికి తిరిగి వచ్చేటప్పుడు ఏదో తెలియని
బాధ-భావోద్వేగం కలిగింది. మలేసియాలో పది రోజులు పది గంటల్లా
గడిచిపోయాయి. వెనక్కి తిరిగి ట్రిప్‌ను మళ్లీ ప్రారంభిస్తే... అనిపించింది.
మరి అంతగా కట్టిపడేసిన మలేసియా అందాలు, అద్భుతాలు, విశేషాలు
ఏంటో తెలుసుకోవాలని ఎవరికుండదు చెప్పండి. అందుకే ఈ వారం కవర్
స్టోరీ మలేసియా అందాలపై ప్రత్యేకంగా మీకోసం.... మరి చదివి
ఆస్వాదించండి.



పుత్రజయ

ట్విన్ టవర్స్



నాకు అనుకోకుండా మలేసియా వెళ్లే అవకాశం వచ్చింది. 31 ఆగస్టు, 1957 మలేసియా స్వాతంత్ర్య దినోత్సవం. అలాగే మలేసియా అంతర్జాతీయ టపాసుల పోటీలు సైతం వున్నాయి. ఆ సందర్భంగా అక్కడి పర్యాటక శాఖ "టూరిజం మలేసియా" ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురం ప్రింట్ మీడియా జర్నలిస్టులం ప్రయాణం కట్టాం. ప్రజాశక్తి నుంచి నేను వెళ్లాను. విమాన ప్రయాణం కొత్తేమి కాకపోయినా, విదేశాలకు 'వీసా' తీసుకుని వెళ్లడం ఇదే ప్రథమం. దాంతో లోలోపల ఏదో తెలీని ఉద్విగ్నత నెలకొంది. గత నెల 26న హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అర్థరాత్రి ఒంటి గంటకు ప్రయాణం ప్రారంభమైంది. ఇమ్మిగ్రేషన్ తీసుకుని మలేసియా ఎయిర్‌లైన్స్ లోపలికి అడుగుపెట్టాం. విదేశాల్లో తొలి అడుగు పెట్టే వేళ కావడంతో లోలోన ఏదో కొత్త అనుభూతి. అనందం కూడా. విమానం 15 నిమిషాలు ఆలస్యంగా కదిలింది. అర్థరాత్రి సమయాన తెల్లని మబ్బుల్లో తేలియాడుతున్న అనుభవం. కిందికి చూస్తే హైదరాబాద్ నగరం కుగ్రామంలా కనిపించింది. అప్పుడు స్ఫురించింది... విమానాన్ని ఆవిష్కరించిన 'రైట్' బ్రదర్స్ మెదిలారు. వారికి మనస్సులోనే జోహార్లు అర్పించాను. గాల్లో హంస తూలికా తల్పంలా దూసుకుపోతున్న విమానం నాలో కొంగొత్త భావాలకు తెరలేపింది. పదిరోజుల్లో (ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు) మేం చూడబోయే పర్యాటక ప్రాంతాలు మనస్సులో కదలాడాయి. మొత్తం నాలుగున్నర గంటల ప్రయాణం తర్వాత మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో దిగేసరికి ఉదయం ఎనిమిది అయింది.

కౌలాలంపూర్‌లో దిగగానే టూరిజం మలేసియా ఏర్పాటు చేసిన కారు, గైడ్ రెడీ! ముందుగానే పదిరోజుల షెడ్యూల్ ఖరారవడంతో మా గైడ్ వాటిని ఐదు నిమిషాల్లో చెప్పేశాడు. మేం తీసుకెళ్లిన అమెరికన్ డాలర్లను ఎయిర్‌పోర్టులోనే మలేసియన్ కరెన్సీ రింగెట్స్‌లోకి మార్చుకుని మరీ కౌలాలంపూర్ సిటీలోకి బయలుదేరాం. దాదాపు గంట ప్రయాణం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు లాగే దీన్ని నగరానికి అవతల అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించారు. అక్కడి ఎయిర్‌పోర్టులో ట్రాన్సిట్ రైళ్లు ఉన్నాయి. ఎస్కలేటర్లు, లిఫ్ట్‌ల సంగతి ఇక చెప్పక్కర్లేదు. ప్రయాణీకులకు ఏమాత్రం





రెడ్ ఇండియన్ 'షో'

మలేసియాలోని మలక్కా సమీపంలోని అఫోమాస రిసార్ట్‌లో రెడ్ ఇండియన్ షో ప్రత్యేక ఆకర్షణ. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ కౌబాయ్ టౌన్‌లో జరిగే కార్యక్రమానికి విచ్చేస్తారు. చిన్న పిల్లలు, పెద్దలు ఇక్కడ జరిగే వింతలు విశేషాలను తిలకిస్తారు. నోట్లో పెట్రోల్ లేదా కిరోసిన్ పోసుకుని కణకణమండే కాగడాలపైకి ఊదేస్తారు. ఫైర్ బాళ్లతో ఆటాడుతారు. దీన్ని టూరిస్టులు పూర్తిగా ఎంజాయ్ చేస్తారు. అప్పటికప్పుడు సింహాలు, పులులను సందర్శకుల పక్కన కూర్చోపెట్టి ఫోటోలు తీస్తారు. ఇది కూడా వ్యాపారమే.

'రెడ్ ఇండియన్ షో'లో విన్యాసాలు



ఇబ్బంది కలిగించని రీతిలో ఎయిర్‌పోర్టును మలిచారు. నిజానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మలేసియా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీకి భాగస్వామ్యం ఉంది. ప్రయాణంలోనే గైడ్ మలేసియా సాధారణ, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను తనకు తెలిసిన మేరకు చెప్పడం ప్రారంభించాడు. ఓ పక్క అతను చెప్పేది వింటూనే ముగ్గురం రోడ్డుకు ఇరువైపులా కనిపిస్తున్న భవనాలను, పామాయిల్ తోటలను, ఎత్తయిన పర్వతాలను, పచ్చదనాన్ని పరికిస్తూ మా కోసం 'బుక్' చేసిన హోటల్ ఈక్వటోరియల్‌కు చేరుకున్నాం.

కౌలాలంపూర్ ది సిటీ ఆఫ్ ఎం'జాయ్'

షెడ్యూల్ ప్రకారం మా పర్యటన తొలి ఐదు దినాలు మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లోనే. ఆ దేశమంతా టూరిజం ప్రాంతాలు, స్థలాలు ఉన్నాయి. అయినా నావరకు కౌలాలంపూర్ బాగా నచ్చింది. అది ఆసియాలోని అత్యుత్తమ నగరాల్లో ఒకటి. పర్యాటకులు ఎక్కువగా ఇష్టపడే ప్రదేశం. 1850లలో దీని ఆనవాళ్ళు బయటపడ్డాయి. మలేసియా ఆర్థిక కేంద్రంగా కూడా భాసిల్లుతోంది. 1957లో మలేసియాకు స్వాతంత్ర్యం వచ్చింది. 1972లో నగర హోదా కల్పించారు. ప్రస్తుతం ఇక్కడ 1.6 మిలియన్ల జనాభా నివసిస్తోంది. ఇక్కడ చూడదగ్గ ప్రాంతాలు ఎన్నో ఉన్నాయి.

బార్డ్ పార్క్

మా పర్యటనలో తొలుత మేం అడుగుపెట్టింది కెఎల్ బార్డ్‌పార్క్‌లోకి. ప్రపంచంలోనే అతిపెద్ద పక్షుల క్షేత్రమిది. ఇందులో రకరకాల చిలుకలు, పిచ్చుకలు, బాతులు, ఉష్ట్రపక్షులు ఉన్నాయి. 3000 రకాల పక్షుల ఆవాసంగా వున్న 20.9 ఎకరాల ప్రాంతానికి సన్నటి వల కప్పారు. దీని పక్కనే కెఎల్ సీతాకోకచిలుకల పార్కు, జింకల పార్కు ఉన్నాయి. సుమారు 120 రకాల సీతాకోకచిలుకలు 6000 వేల వరకు కనిపిస్తాయి. విభిన్నమైన మొక్కలతో పార్కును అందంగా తయారుచేశారు. జింకలపార్కు దీనికి ప్రత్యేక ఆకర్షణ. ఇకపోతే ఆపక్కనే పూలమొక్కల వనం. దాదాపు 800 రకాల మొక్కలు కనిపిస్తాయి. మలేసియా జాతీయ పుష్పం హైబిస్కస్ దీన్ని స్థానికంగా 'బుంగారయా'గా పిలుస్తారు. ఈ ప్రదేశాలన్నింటిని కలుపుతూ 'లేక్ గార్డెన్స్' ఉంది. రెండు సరస్సులను కలిపి 200 ఎకరాల్లో రూపొందించారు. దీని పరిసర ప్రాంతాల్లో బోట్ హౌస్, హెర్బ్స్ గార్డెన్స్, ఇస్లామిక్ ఆర్ట్స్ మ్యూజియం, జాతీయ మసీదు, రాయల్ మలేసియన్ పోలీస్ మ్యూజియం, ప్లానిటోరియం తదితర ప్రముఖ పర్యాటక స్థలాలు విదేశీ టూరిస్టులను అలరిస్తున్నాయి. పిల్లల ఆటస్థలాలు సైతం ఉన్నాయి. కౌలాలంపూర్ సిటీ సెంటర్ (కెఎల్‌సిసి) మరో అద్భుత కట్టడం. 74 రకాల 1900 మొక్కలతో కెఎల్‌సిసిని అభివృద్ధి చేశారు. ఆర్కిటెక్చర్ అద్భుతంగా ఉంటుంది. 1.3 కిలోమీటర్ల మేర రబ్బరుతో కూడిన జాగింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల హోటళ్లల్లో ఉండే సందర్శకులు, పర్యాటకులు ఇక్కడ ఉదయం లేవగానే ట్రాక్‌పై జాగింగ్ చేయడానికి ఇష్టపడతారు. దాని కిందే 'సూర్య కెఎల్‌సిసి' పేరుతో భారీగా షాపింగ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో 300 జాతీయ, అంతర్జాతీయ

ఉన్నాయి. ఇక్కడే పెట్రోనాస్ ట్విన్ టవర్స్‌ను నిర్మించారు. పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ను తలదన్నే రీతిలో ఈనిర్మాణం సాగింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రెండు టవర్లను స్కై బ్రిడ్జితో అనుసంధానించారు. 451.9 మీటర్ల ఎత్తుతో ప్రపంచ గుర్తింపు పొందింది. 41వ అంతస్తులో స్కై బ్రిడ్జి ఉన్న ట్విన్ టవర్స్‌కు స్టీల్, గ్లాస్‌ను అధికంగా ఉపయోగించారు. ఈ నిర్మాణం 'ఇస్లాం' ఆర్కిటెక్చర్‌ను పోలి ఉంటుంది. ఇందులో కన్వెన్షన్ సెంటర్, ఫైవ్‌స్టార్ హోటల్, ల్యాండ్ స్కేప్ పార్క్, మహ్మదీయుల ప్రార్థనా మందిరం

'బాతూ' గుహలు...



మలేసియాలోని సెలెంగర్ రాష్ట్రంలో బాతూ గుహలు సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. సెలెంగర్ నగర శివార్లలో ఇది ఉంది. ఇక్కడ మూడు పెద్ద గుహలు ఉన్నాయి. ప్రధాన గుహలో పురాతన హిందూ సుబ్రమణ్య స్వామి దేవాలయం ఉంది. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడికి సందర్శకులు వస్తుంటారు. ముఖ్యంగా ప్రతియేటా జరిగే 'తైపూసమ్' పండుగ సందర్భంగా ఈ తాకిడి ఎక్కువగా ఉంటుంది. బాతూ గుహల్లోకి వెళ్లడానికి 271 మెట్లు ఎక్కి వెళ్లాల్సి ఉంటుంది. అయితే పురాతనమైనది కావడం వల్ల అధునాతన పద్ధతుల్లో అభివృద్ధి చేయలేదు. వీటిని పరిశీలిస్తే మన విశాఖ సమీపంలోని అరకు బొర్రా గుహల మాదిరిగా కనిపిస్తాయి. వాటికీ వీటికి ఒక్కటే తేడా. అదే వెలుగు. బొర్రా గుహలు చీకటిగా ఉంటే, బాతూ గుహలు వెలుగులు విరజిమ్ముతుంటాయి. తలపెకెత్తి చూస్తే సన్నని రంధ్రం రెండింటిలోనూ కనిపిస్తుంది. బాతూ గుహల పక్కనే రామాయణ గుహలు ఉన్నాయి. ఈ గుహలను టూరిస్టులు పెద్దఎత్తున సందర్శిస్తారు. ఇక్కడే సుబ్రమణ్యస్వామిని దర్శించుకుని సేద తీరతారు. స్థానికులేగాక విదేశీయులూ ఇక్కడకు వస్తారు. మలేసియా వెళ్లిన ప్రతి భారతీయుడూ ఈ ఆలయాన్ని దర్శించుకుంటారని చెప్తుంటారు.

ఉన్నాయి. ప్రపంచంలోనే అతి ఎత్తైన భవనాలలో ఇది కూడా ఒకటి. దీన్ని ప్రతిరోజు పెద్ద ఎత్తున సందర్శిస్తారు. 100 ఎకరాల్లో 88 అంతస్థులతో ట్విన్ టవర్లను అద్భుతంగా నిర్మించారు. 1992లో శంకుస్థాపన చేసి 1998లో పూర్తి చేశారు. దాని పక్కనే కెఎల్ టవర్ ఉంది. దీన్ని కొంచెం ఎత్తయిన ప్రాంతంలో కట్టారు. దీంతో ట్విన్ టవర్స్ కంటే పొడవుగా కనిపిస్తుంది.

పుత్రజయ..

పుత్రజయ... మలేసియాకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్థంభం వంటిది. ప్రభుత్వ ప్రక్రియ ఆసాంతం ఇక్కడి నుంచే నడుస్తుంది. పుత్రజయలో రాజు తోపాటు ప్రధాన మంత్రి, ఉప ప్రధాని, మంత్రుల కార్యాలయాలు, నివాసాలు ఉన్నాయి. ఇక్కడ సామాన్య పౌరులకు అవకాశం లేదు. కీలకమైన ప్రభుత్వ వ్యవహారాలు నెరపుతుంటారు. అలాగే రాజు సెలవులు గడపడానికి ప్రత్యేక భవనాలను ఇక్కడే ఏర్పాటు చేశారు. విశాలమైన రోడ్లు, పూలమొక్కలు, అందమైన వీధి దీపాలు, ఆకాశ హర్మ్యాలతో దేదీప్యమానంగా పుత్రజయ వెలుగుతూ ఉంటుంది.

మలక్క ...హెరిటేజ్ సిటీ

కౌలాలంపూర్‌లో దాదాపు ఐదు రోజులు ఉండి పలు పర్యాటక ప్రదేశాలను చూసిన తరువాత ఆరో రోజు మలక్క నగరానికి ప్రయాణం కట్టాం. ఈ ప్రాంతాన్ని హెరిటేజ్ సిటీగా యునెస్కో గుర్తించింది. దీని ఆనవాళ్లను 1403వ సంవత్సరంలోనే గుర్తించారు. ఇక్కడి సంస్కృతి విభిన్నంగా ఉంది. పోర్చుగీసు, డచ్, బ్రిటీషు పాలకులు ఈ నగరాన్ని పాలించారు. స్థానిక ప్రజల సాంప్రదాయాలు, ఆహారం, పండుగలు, నృత్యాలు, భవనాలు, పద్ధతులు మలక్క నగర సంస్కృతికి అద్దం పడతాయి. ఇక్కడ రెస్టారెంట్లు, కేఫ్‌లు, ఫుడ్ కోర్టులు, పబ్‌లు తదితరాలు బోలెడు. అఫామోస రిసార్ట్, వాటర్‌వరల్డ్, జంతువుల శాల, బాబా నియోన్య హెరిటేజ్ మ్యూజియం, పీపుల్స్ మ్యూజియం, ఇండిపెండెన్స్ మెమోరియల్, మ్యారిటైమ్ మ్యూజియం మలక్క నగరానికి అందాన్ని చేకూరుస్తున్నాయి.

కెఎల్ మోనోరైల్

కౌలాలంపూర్‌లో కెఎల్ మోనో రైల్‌కు ప్రముఖ స్థానముంది. 11 స్టేషన్ల ద్వారా వచ్చే ప్రయాణికులకు సేవలు అందిస్తుంది. ప్రధానంగా కౌలాలంపూర్ సెంట్రల్ నుంచి నగరంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను, హోటళ్లను, షాపింగ్ మాళ్లను కలుపుతూ ప్రయాణిస్తుంది. ఉదయం ఆరు గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటలకు పనిచేస్తుంది. బిజీ వేళల్లో ఐదు నిమిషాలకొకమారు, తీరికవేళల్లో ఆరు నుంచి 10 నిమిషాలకు ఒకమారు స్టేషన్లకు చేరుతుంది.

అగ్రో టూరిజం

మలేసియాలో మా బృందం ప్రధానంగా నాలుగు పట్టణాలను సందర్శించింది. తొలుత కౌలాలంపూర్, ఆతరువాత మలక్క, జోహారుబహ్రూ, దేశారు బీచ్ తదితర ప్రాంతాలు తిరిగాం. మలక్క ప్రాంతంలో పెద్దఎత్తున ఫ్రూట్ ఫామ్స్(పండ్ల తోటలు) ఉన్నాయి. వీటిని అగ్రో టూరిజం కింద మలిచారు. ఎక్కడికెళ్లినా పర్యాటకమే కనిపించింది. మలక్కకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న 'డి' ప్యారడైజ్‌కు వెళ్లాం. దాదాపు 150 రకాల పళ్లు ఇక్కడ దొరుకుతాయి. ఇది 168 ఎకరాల్లో ఉంది. అరటి, ట్రాపికల్ ఫ్రూట్స్, వినయార్డ్, ఫ్యాషన్‌ఫ్రూట్స్ ఉంటాయి. ఇకపోతే దేశీయ ఫ్రూట్‌ఫామ్‌లో కూడా భిన్నమైన పళ్లు లభిస్తాయి. 100 ఎకరాల్లో ఉండే

థౌజెండ్ ఫింగర్ బనానా

ఈ తోటలో సీజనల్, డ్యూరియన్, రంబూథాన్, పల్సాన్ పళ్లు దొరుకుతాయి. నాన్ సీజన్‌లో జామ, యాపిల్, ఫ్యాషన్ ఫ్రూట్, జాక్‌ఫ్రూట్, పైనాపిల్, బత్తాయి తదితర పళ్లు అందుబాటులో ఉంటాయి. థౌజెండ్ ఫింగర్ బనానా రెండు సీజన్లలోనూ లభిస్తుంది.

హోమ్'స్టే'

ఈ దేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు హోమ్‌స్టే ప్రధానమైంది. పరిశ్రమలు పెద్దగా ఉండవు. ఎక్కువగా విదేశీ టూరిస్టుల ఆధారంగా గ్రామాల్లో మలేసియన్లకు ఉపాధి దొరుకుతుంది. పర్యాటకులు రోజుల తరబడి గ్రామాల్లో ఉండేందుకు ఇష్టపడతారు. దీంతో వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు హోమ్‌స్టేలో లభిస్తాయి. టూరిజం మలేసియా హోమ్‌స్టే కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోంది. మలక్క సిటీకి 24 కిలోమీటర్ల దూరంలోని మసీద్ తన్జ్ శెరి తాజుంగ్ హోమ్‌స్టేకు వెళ్లాం. అక్కడ పర్యాటకులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో పరిశీలించాం. టూరిస్టులకు స్వచ్ఛమైన వంటకాలను వడ్డిస్తారు. అందించే సౌకర్యాలు, కల్పించే వసతుల మేరకు ఛార్జీలు వసూలు చేస్తారు. ఇక్కడ సాయంత్రం పూట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వారెవా... ఏమి రుచి

మలేసియాలో ఆసియా వంటకాలకు కొదవే లేదు. రుచిలో స్వల్పమైన తేడాలు ఉన్నప్పటికి అన్ని రకాల భోజనం దొరుకుతుంది. బ్రేక్‌ఫాస్ట్ అయితే అదురుతుంది. కోడిగుడ్డు ఆమ్లెట్ అద్భుతంగా వేస్తారు. భారత్‌కు సంబంధించి ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు చెందిన వంటకాలు మాత్రమే అందుబాటులో ఉంటాయి. బిర్యానీ సైతం దొరుకుతుంది. అరటిఆకుల్లో భోజనం వడ్డిస్తారు. ఇక దోసె, చపాతి, పూరి లభిస్తాయి. టమాట, కొబ్బరి పచ్చళ్లు సైతం నోరూరిస్తాయి. వివిధ పద్ధతుల్లో చేసిన నూడుల్స్ రెస్టారెంట్లలో సిద్ధంగా ఉంచుతారు. అలాగే చైనీస్ ఆహారం బాగా దొరుకుతుంది.

నో ట్రా'ఫికర్'

కౌలాలంపూర్ ఎయిర్‌పోర్టు నుంచి వాహనంలో వెళుతుంటే అక్కడ అగుపించిన ప్రశాంత వాతావరణం మమ్మల్ని కట్టిపడేసింది. రోడ్ల మీద అధునాతనమైన కార్లు కనిపించలేదు. మీడియం కార్లే దర్శనమిచ్చాయి. ఎక్కువగా చిన్నకార్లు రోడ్లమీద స్వారీ చేస్తున్నాయి. ఇకపోతే బైక్ సంగతి. అక్కడ మోటోబైక్స్ ఎక్కువ. అదేనండి. మనం మోపెడ్స్ అంటామే! ఆ... అవే.

అంతర్జాతీయ టపాసుల పోటీ

'మర్‌దేకా' సందర్భంగా మలేసియా అంతర్జాతీయ టపాసుల పోటీలను నిర్వహిస్తారు. ఇది కూడా ప్రతిష్టాత్మకమైన పుత్రజయ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుంది. దీని సందర్శకులకు ఉచిత ప్రవేశం కల్పిస్తారు. గత ఏడాది జరిగిన పోటీల్లో దాదాపు 30పైగా దేశాలు పాల్గొన్నాయి. అప్పట్లో స్పెయిన్ విజేతగా నిలిచింది. ఈమారు ఆగస్టు 12 నుంచి 19 వరకు పోటీలు నిర్వహించారు. మలేసియా, చైనా, కెనడా, స్పెయిన్, ఆస్ట్రేలియా తదితర దేశాలు పోటీలో ఉన్నాయి. ఆస్ట్రేలియా 'గోల్డెన్ మర్‌దేకా ట్రోఫీ'ని ఎగరేసుకుపోయింది. అత్యంత నాణ్యమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఇవ్వకుండా చేపడతారు. మేం వెళ్లిన రోజున గ్రాండ్ ఫైనల్ జరిగింది. దాదాపు గంటసేపు చూశాం. నేల నుంచి ఆకాశంలోకి దూసుకెళ్లి టపాసులు పేలుతుంటే అద్భుతంగా అనిపిస్తుంది. వివిధ రంగుల్లో తారలు నేలరాలుతుంటే చిన్న పిల్లలైతే కేరింతలు కొట్టారు. మేం చూసిన రోజున టపాసుల తయారీలో ఆస్ట్రేలియా తన ప్రతిభాపాటవాలను చూపింది. పోటీలకు ముందు మలేసియా ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ పోటీలను పుత్రజయ కన్వెన్షన్ సెంటర్ అనువుగా ఉందా లేదా అని గాల్లో చక్కెర్లు కొట్టి మరీ పరిశీలిస్తుంది. అక్కడి నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చాకే పోటీలు ప్రారంభమవుతాయి. గట్టి భద్రతాపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ పోటీలను తిలకించేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం రవాణా ఏర్పాట్లు సైతం చేస్తుంది.

విశాలమైన రోడ్లు. ఆ...! ఇక్కడ మనకు లేవా అని మీరనొచ్చు. అవును మనకూ ఉన్నాయి. కాని అక్కడ కొంత విభిన్నంగా కనిపించాయి. సాధారణ పట్టణాల్లో నాలుగు లేన్లు, గ్రామీణ ప్రాంతాల్లో డబుల్ రోడ్లు అందుబాటులో ఉన్నాయి. ట్రాఫిక్ నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తారు. నగరాల్లో ఎక్కువగా ఎనిమిది లేన్ల రోడ్లు ఉన్నాయి. మధ్యలో నుంచి తుర్రుమంటూ 70 కిలోమీటర్ల వేగంతో మోటొబైక్స్ (మోపెడ్స్) దూసుకుపోతున్నాయి. మేం ఆశ్చర్యపోయాం. ఇదేంటి ఇలా అని మా గైడ్‌ని అడిగాం. "మోపెడ్స్‌కు వాహనాలకు మధ్యలో తగినంత స్థలం ఉంటుంది.. ట్రాఫిక్ జామ్ అయినా మోటొబైక్స్ ఆగవని" సెలవిచ్చాడు. రెడ్ సిగ్నల్ పడితే చాలు చచ్చినట్లు వాహనాలు ఆగాల్సిందే. లేకుంటే ఊచలు లెక్కించాల్సి వస్తుంది.

బీచ్‌లు...విశ్రాంతికి చిరునామాలు

మలేసియాలో బీచ్‌లకు కొదవే లేదు. దేశంలో దాదాపు 300 పైగా బీచ్‌లు ఉన్నాయి. మేమైతే 'పుల్సాయి దేశారు' బీచ్‌లో ఒక రాత్రి ఉన్నాం. సాయం సంధ్యవేళ గంటల తరబడి నడిచాం. ఇసుకలో ఎంత నడిచినా అలసట రాలేదు. సముద్ర జలాల హోరు ఆకాశంలో నుంచి వస్తున్నట్టుగా వింతవింత శబ్దాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి. సముద్రపు తీరాన ప్రయివేటు సంస్థలు పెద్దఎత్తున బీచ్‌లను అభివృద్ధి చేస్తున్నాయి. పుల్సాయి దేశారు బీచ్ నుంచి కేవలం 20 కిలోమీటర్ల దూరంలోనే సింగపూర్ ఉంది. ఇక్కడి నుంచి షిప్‌ల ద్వారా అక్కడి వెళ్లే అవకాశం ఉంది. అయితే ఇక్కడ కూడా 'వీసా' ఉండాల్సిందేనండోయ్.

భారీ షాపింగ్ మాళ్లు

మలేసియాలో ఎక్కడకెళ్లినా పర్యాటక ప్రాంత అనవాళ్లే ఉంటాయని ఇంతకు ముందే చెప్పాను కదా. ఇక్కడ మరో ప్రత్యేకత కూడా ఉంది. రిసార్టులు, హోటళ్లు, బీచ్‌లు, ప్రముఖ ప్రదేశాలకు వెళ్లినా అక్కడ తమ తమ సంస్థలకు చెందిన విశేషాలతో ప్రత్యేక వస్తువులు స్టోర్‌లలో పెట్టి అమ్ముతారు. కౌలాలంపూర్‌లోనైతే దాదాపు 30 వరకు భారీ షాపింగ్ మాళ్లు ఉన్నాయి. డ్యూటీ ఫ్రీ ఔట్‌లెట్స్ సైతం విరివిగా కనిపించాయి. పెద్దపెద్ద షాపులు అత్యధికంగా స్టార్ హోటళ్లకు సమీపంలోనే ఉంటాయి. వీటిని ఉదయం 10 గంటల నుంచి రాత్రి పది గంటల వరకు తెరిచి ఉంటాయి. మేము అక్కడక్కడా షాపింగ్ చేశాం. మన రూపాయి విలువ తక్కువ కావడంతో మనకు ధరలు ఎక్కువగానే అనిపించాయి. ఒక టీషర్ట్ 49 రింగెట్లు. అంటే ఒక రింగెట్ మన రూపాయల్లో 14. టీషర్ట్ ధర సుమారు 686 రూపాయలన్న మాట. మనకు ఇక్కడ రూ. 400ల్లో దొరుకుతుంది. 'మర్‌దేకా' ఉత్సవాల సందర్భంగా మలేసియా 'మెగా సెల్ కార్నివాల్' జరిగింది. విదేశీ టూరిస్టులు పాస్‌పోర్టులు చూపిస్తే 'ప్రివిలేజ్ కార్డు'లు సైతం సమకూరుస్తారు. తద్వారా కొంత రిబేటు పొందడానికి అవకాశం ఉంటుంది. బింటాంగ్, అబ్దుల్ రహమాన్, అపాంగ్, తున్ రజాక్, బంగాసర్, తున్ హెచ్.ఎస్.లీ ప్రాంతాల్లో ఎక్కువగా మాళ్లు ఏర్పాటు చేశారు. వీటిల్లో కొన్ని కోట్ల మలేసియన్ రింగెట్ల వ్యాపారం జరుగుతుంది.



రిక్షాలు..ఎడ్లబళ్లు

పర్యాటకులు సరదాగా రోడ్ల మీద తిరగడానికి టాక్సీలు, బస్సులతోపాటు రిక్షాలు, ఎడ్లబళ్లు అందుబాటులో ఉంటాయి. ఇవి ఎక్కువగా మలక్కలో దర్శనమిస్తాయి. పురాతన నగరం కావడంతో ఎక్కువగా పర్యాటకులు ఇక్కడకు రావడానికి ఇష్టపడతారు. చైనీయులు ఎక్కువగా ఇక్కడకు వస్తారు. మలక్కల్లోని హోటళ్లలో అధికభాగం వీరితోనే నిండిపోతాయి. చైనీస్ వంటకాలకు ఇక్కడ భలే గిరాకి. వీరు రోడ్ల మీద ట్యాక్సీ ఎక్కడానికి ఇష్టపడరు. ట్రిషా రైడ్(రిక్షా) చేయడానికి ఉత్సుకత చూపుతారు. మ్యూజియం ముందు ఎక్కువగా ఎడ్లబండ్లు, రిక్షాలు దొరుకుతాయి. ఒకసారి రైడ్ చేస్తే కనీసం ఐదు రింగెట్లు తీసుకుంటారు.

సాంప్రదాయ ఇళ్లు

కౌలాలంపూర్, పుత్రజయతో సహా ప్రధాన పట్టణాలు మినహా మిగతా చిన్న చిన్న పట్టణాలు, గ్రామాల్లో సాంప్రదాయ ఇళ్లే ఎక్కువగా కనిపిస్తాయి. కౌలాలంపూర్ నగర శివార్లలో ఇలాంటి ఇళ్లు ఉంటాయి. నిజానికి వీటిని మలేసియా ప్రభుత్వం స్థానికులకు నిర్మించి ఇస్తోంది. సంప్రదాయబద్ధంగా నిర్మించే ఇళ్లకు సాధారణంగా 12 నుంచి 16 బీమ్‌లు (పిల్లర్లు) వేస్తారు. ఒక్కొక్కటి రెండు మీటర్ల ఎత్తులో నిర్మిస్తారు. అందంగా ఉండే టైల్స్‌ను వాడతారు. బాబిలోనియన్ ఆర్కిటెక్చర్‌ను వీళ్లు అనుసరిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ ఇళ్లు ఎక్కువగా కనిపిస్తాయి.

మలేసియా స్వాతంత్ర్య దినోత్సవం

'టూరిజం మలేసియా' ప్రతియేటా తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని (మర్‌దేకా) కూడా టూరిజం అభివృద్ధికి ఉపయోగించుకుంటోంది. ప్రతియేటా ఆగస్టు, 31న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తారు. ఇది మలేసియన్లకు ప్రత్యేకమైన రోజు. ఎందుకంటే సాధారణ రోజుల్లో రాజు ప్రజలకు కనిపించరు. ఈరోజున కౌలాలంపూర్‌లో 'దాతరన్ మర్‌దేకా' (ఇండిపెండెన్స్ స్క్వేర్)లో జరిగే పెరేడ్‌కు ఆదేశ త్రివిధ దళాలు, పోలీసులు, హోంగార్డ్స్, విద్యార్థులు, వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు పాల్గొంటాయి. ఈ సందర్భంగా రాజు సాధారణ ప్రజలను కలుస్తారు. రాణి కూడా ఈ కార్యక్రమాలకు హాజరవుతారు. రాణి మాత్రం సాధారణ సమయాల్లోనూ దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రాజవంశీయులు సైతం కార్లల్లో కూర్చుని పెరేడ్‌లో భాగస్వాములవుతారు. దీనికి దేశ ప్రధాని, ఉప ప్రధాని, మంత్రివర్గ సభ్యులు, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల అధిపతులు వస్తారు. ఈ పెరేడ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. దాదాపు మూడు గంటలపాటు నిర్విరామంగా పెరేడ్ జరుగుతుంది. భారీ బందోబస్తు కాస్త ఎక్కువగా ఉంటుంది. అయితే మన ఢిల్లీలో జరిగే పెరేడ్ అంత కాదు లెండి.

✻

గాంధీజీ పాకీ పని పవిత్రమైందంటూ వారి పట్ల మంచిగా ప్రవర్తించాలని చెప్పారే తప్ప దాన్ని తొలగించేందుకు గాని, లేదా దళితులే దానికి బలయ్యే స్థితిని మార్చేందుకుగాని ప్రయత్నించలేదు. తాను కూడా దొడ్లు శుభ్రం చేయడం ద్వారా ఆయన ఆదర్శంగా వుండటానికి ప్రయత్నించారు. అయితే అంబేద్కర్ అందుకు భిన్నంగా పాకీ వృత్తి లేకుండా పోవాలనీ, ఎవరైనా సరే ఆ పని చేయకూడదనేది తన అభిమతమని చెప్పారు.అయితే ఆ విధమైన స్పృహ సమాజంలో రావడానికి చాలా కాలం పట్టింది.1993 జూన్ 5న గాని పార్లమెంటు ఆ విధమైన చట్టం చేయలేదు.



'చండాలం' చరిత్ర

ఫ్యాషన్ షోల వెలుగు జిలుగులు, అందాల పోటీలు,కొత్త బంగారు లోకంలో నగల నిగనిగలు, పట్టు చీరలూ, దూసుకు పోయే వాహనాలూ, మధుపాన సేవనలు, ఆకాశ సౌధాలు, అగాధ సంపదలూ, వేద మంత్రాలు, నవ నాగరిక సోయగాలు, ఆధునిక వేషాలు, అలవోక జీవితాలు ఇలాంటివాటితో సంబంధం లేని పరమ చండాలమైన విషయం ఇది. పుస్తకం పేరే 'మాకొద్దీ చండాలం!' మానవ జీవితంలో అతి ముఖ్యమైన అదే సమయంలో అత్యంత అసహ్యించుకోబడుతున్న జీవన కృత్యం చుట్టూ అల్లుకున్న అభాగ్యుల చరిత్ర. విసర్జించిన మలాన్ని మోసుకుపోయే... శుభ్రం చేసే హీన వృత్తి పూర్వపరాల పరిశీలన ఇందులో చూస్తాం. ఆ విధంగా ఇది చాలా అరుదైన గ్రంథమే. దీన్ని గురించి ఇంతగా చెప్పుకోవాలా అని ఎవరికైనా అనిపించిందంటే ఈ పుస్తకం పరమార్థం నెరవేరినట్టే.

"ఆంధ్ర ప్రదేశ్‌లో మానవ మలాన్ని చేతులతో ఎత్తే పాకీ పని అనేక సంవత్సరాలుగా నిరాటంకంగా సాగుతూనే వుందన్నది దాచేస్తే దాగని సత్యం. ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చేందుకు చేసిన చిన్న ప్రయత్నమే ఈ పుస్తకం....2005 సంవత్సరంలో కూడా ఇంకా ఇండ్లలో బహిరంగ ప్రదేశాల్లో వున్న వేలాది వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లలో మానవమలాన్ని చేతులతో ఎత్తే పాకీ పని ఇంకా ఎందుకు కొనసాగుతున్నదో వివరించేందుకు ఈ పుస్తకంలో ప్రయత్నించాం. ఈ సమస్యను కులం దృష్టి కోణం నుంచి అర్థం చేసుకోవడానికి మేం ప్రయత్నించాం. ఇలాంటి విధానం కొనసాగడానికి ప్రధాన బాధ్యత కుల వ్యవస్థలో వుంది. ఆధిపత్య కులాలు, సంపన్న వర్గాల వారి దృక్పథాల్లో వుంది. సఫాయి కర్మచారులు సాగించిన ఆందోళన ఫలింగా డ్రై లెట్రిన్‌లను పాకీపనిని నిషేధిస్తూ(1993లో) ప్రభుత్వం చట్టం చేసినా దాన్ని అమలు పర్చడంలో వైఫల్యం వుంది.." అని రచయితలు గీతా రామస్వామి, విమల 'ఈ పుస్తకం గురించి' ముందుమాటలో వివరించారు.

" మనుషుల మలం వేసే ఆ గోతి దగ్గర గడ్డి నేలపై పడి నేను భోరున ఏడ్చాను. అట్లా ఏడుస్తూనే మా వాళ్లతో అన్నాను నాకు చచ్చిపోవాలని వుందని. ఏ భగవంతుడన్నా మనుషుల మలాన్ని చేతులతో ఎత్తాడా? ఎవరు చెప్తారీ ప్రశ్నకు సమాధానం? ఇంతకన్నా శిక్షించదగిన పరిస్థితి దళితుడికేమైనా వుందా? ఆ తరువాత ఎన్ని నిద్ర లేని రాత్రులు గడిచాయో చెప్పలేను. నేను స్తబ్దుడినై పోయా. ఎవరితో మాట్లాడాలనిపించేది కాదు. తిండి తినాలనిపించలేదు...." సఫాయి కార్మికుల వృత్తి మార్పించడం కోసం కృషి చేసే బెజవాడ విల్సన్ ఆత్మఘోషలోని ఈ మాటలతో పుస్తకం మొదలవుతుంది. ఈ ఘోష విల్సన్ ఒక్కడిదేనా? హైదరాబాద్ నగరంలో పాతబస్తీలోని మెహదర్ వాడీలో పందులు తిరుగుతున్న వీధిలో మురికి దుర్గంధం మధ్య చెట్టు నీడన నులక మంచం మీద కూచుని వున్న డెబ్బయ్యేళ్ల చాంద్ కౌర్, చంద్రో, హజ్రత్,దేవదాసు, సౌదామిని, నారాయణమ్మ, వినోద్ ఎవరిని పలకరించినా ఈ ఘోషే వినపడుతుంది. ఎవరు వీళ్లంతా? వందల వేల సంవత్సరాలుగా కుల వివక్షతకు, అణచివేతకు అంటరాని కులాలుగా వెలివేతకు గురైన దళితులు వాళ్లు. ఇతరులు విసర్జించిన మలాన్ని చేతులతో ఎత్తి శుభ్రం చేసిన వాళ్లు. తమపై బలవంతంగా రుద్దబడిన సమస్త పారిశుధ్య పనులను చేసిన నేరానికి ఆధిపత్య కులాల చేత అపరిశుద్ధులుగా పిలవబడిన వాళ్లు. వాళ్లు పాకీ పని వారు. అంటూ రచయితలు ఈ 'వృత్తి'చరిత్ర స్థూలంగా పరిచయం చేశారు.

భారత దేశంలో ప్రాచీన కాలంలోనే చక్కటి నైపుణ్యంతో కూడిన మురుగునీటి పారుదల వ్యవస్థ వుండేది. స్నానపు తొట్ల పక్కనే దొడ్లు నిర్మించి వాటిలోంచి మల మూత్రాలు నీళ్లు పోయగానే కిందకు కొట్టుకుపోయే ఏర్పాటు వుండేదట. హంపీ,ఢిల్లీ ఎర్రకోట, రాజస్థాన్ పురాతన ప్రాంతాలలో కూడా ఈ విధమైన ఏర్పాట్లు కనిపిస్తాయి. అందువల్లనే మానవ మలాన్ని చేతులతో ఎత్తి శుభ్రం చేసే పాకీ పని ఏ కాలంలో ప్రారంభమైందనే విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. విభిన్న శక్తులు వారి వారి ప్రయోజనాలకు అనుగుణంగా చెబుతుంటారు. మొత్తంపైన భారత దేశంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థకు పాకీ వృత్తిలో అట్టడుగు కులాల వారిని దించడానికి అవినాభావ సంబంధం వుంది.అధమ వృత్తులలో అధమ కులాల వారే వుండాలి. ఆదిమ సమాజల్లోని మైల భావన హిందూ సమాజంలోనూ కొనసాగినప్పటికీ దాన్ని తాత్కాలిక ప్రక్రియగానే చూస్తారు. తర్వాత శుద్ధి జరిగితే మైల పోతుంది. కాని దళితులు జన్మత: అపవిత్రులు కావడం వల్ల వారు పరిశుద్ధులయ్యే ప్రసక్తి వుండదు. అందువల్లనే వారికి అందరూ అసహ్యించుకునే పనులు అప్పగించడం జరుగుతుంది. ఇది కూడా అందులో భాగమే. నారద సంహితలో బానిసలు చేయాలని నిర్దేశించిన 15 కర్మలలో ఒకటి మలాన్ని శుభ్రం చేయడం. కాగా ఈ పని చేస్తున్నారు కాబట్టి చండాలురను బానిసలుగా చూడాలని మరికొన్ని ప్రాచీన సంహితల్లో పేర్కొన్నారు.

బ్రిటిష్ వారు ప్రపంచానికి నాగరికతను ప్రజాస్వామ్యాన్ని నేర్పించామని ప్రగల్భాలు పలుకుతారు. కాని అత్యంత అమానుషమైన అనాగరిమైన బానిస పద్ధతులనూ వారే స్థిరపర్చారు. పాలిత దేశాల ప్రజలు వారికి మనుషుల్లా కనిపించరు. ఇక వారిలో అధమ స్థాయి వున్నవారి గురించి చెప్పేదేముంది?వారి పాలనలోనే పాకీ వృత్తి పాతుకు పోయింది. అప్పటికే వున్న అంటరాని కులాలు వ్యాపారీకరణ పట్టణీకరణ క్రమంలో అవసరమైన పారిశుధ్య అవసరాలకు బాగా పనికి వస్తారని బ్రిటిష్ వారు గుర్తించారు. ప్రత్యేకించి కొన్ని ఆచారాలు పద్ధతులకు చట్టబద్ధతను కల్పించారు. జీవనోపాధి వెతుక్కుంటూ వచ్చి పట్టణ ప్రాంతాలలో పాకీ పని చేసేందుకు సిద్ధమయ్యే వారిని ఉపయోగించుకోవడమే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా [illegible] మరీ ఈ వృత్తి అప్పగించింది. [illegible] ఢిల్లీలో పాకీ

పనిచేసే చుహార్లు పంజాబ్ గ్రామీణ ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారు. తెలంగాణా ప్రాంతంలో ఈ పని చేసే మెహదర్‌లు ఉత్తరాది రాష్ట్రాల నుంచి 1500 ఏళ్ల కిందట నిజాం నవాబు తీసుకొచ్చినవారు. ఆఫ్రికన్ నల్లజాతీయులను బానిసలుగా మార్చిన బ్రిటిష్ వారికి గాని, గ్రామీణులపై ఘోరమైన వెట్టి ని రుద్దిన నిజాంకు గాని ఇవి సహజ లక్షణాలే. అవిభక్త మద్రాసు రాష్ట్రంలో 130 ఏళ్ల కిందట పట్టణీకరణ మొదలైతే దానికి సమాంతరంగా పాకీ పని కూడా పెరిగింది. ఉత్తరాంధ్ర కృష్ణా గోదావరి జిల్లాలలో మాదిగ ఉపకులమైన రెల్లి కులస్తులు, మరికొన్నిచోట్ల యానాదులు, కొన్నిచోట్ల ముస్లింలలో ఒక తెగవారైన హలాల్‌కోర్‌లు పాకీ పని చేస్తున్నారు. దేశంలో తక్కిన చోట్ల కూడా పాకీ పని చేసే వారిని ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరుతో పిలుస్తారు. బెంగాల్‌లో హన్, హాదీ, యుపిలో వాల్మీకీ ధనుక్, మధ్య ప్రదేశ్ అస్సాంలలో మెహదర్, భంగీ, తమిళనాడులో తొట్టి, పంజాబ్‌లో మిరా, లాల్‌బేగి చుహరా వంటివన్నీ వారి పేర్లే. వీరంతా హీనంగా చూడబడుతున్న వారే. సాంకేతికాభివృద్ధి వల్ల కొన్ని వృత్తుల పట్ల చులకన భావం తొలగి పోయినప్పటికీ పాకీ పని విషయంలో అలా జరగలేదు. దళితుల్లో కూడా మహిళలను ప్రత్యేకంగా ఇందుకు వినియోగించడం ఎక్కువ.

అసలు మల విసర్జనే అపవిత్రమైందన్న భావన కూడా వుండబట్టే స్నానానికి ముందే దాన్ని పూర్తి చేయాలని చెబుతుంటారు. గ్రామాలలో సంపన్నులు ఇల్లు ఎంత పెద్దగా కట్టుకున్నా దాంట్లో దొడ్డి ఏర్పాటు చేసుకోవడం అపవిత్రమనుకుని 'బయిలుకు' 'చెంబట్క'కు పోతుంటారు. పట్టణాలలోనైతే ఆర్థిక కారణాలు కూడా తోడై అనేక పోర్షన్లకు కలిపి ఒకే మరుగుదొడ్డి పాకీ వారు శుభ్రం చేసే విధంగా ఏర్పాటు చేయటం ఇటీవలి అనుభవమే. సెప్టిక్ లెట్రిన్లు లేదా ఫ్లషవుట్‌ల పట్ల అనేక దురభిప్రాయాలు మూఢ నమ్మకాలు కూడా వుంటాయి. వీటన్నిటి వల్ల పాకీ వారిని అత్యంత హీనులుగా పరిగణించే దౌర్భాగ్యం సంభవించింది. గాంధీజీ పాకీ పని పవిత్రమైందంటూ వారి పట్ల మంచిగా ప్రవర్తించాలని చెప్పారే తప్ప దాన్ని తొలగించేందుకు గాని, లేదా దళితులే దానికి బలయ్యే స్థితిని మార్చేందుకుగాని ప్రయత్నించలేదు. తాను కూడా దొడ్లు శుభ్రం చేయడం ద్వారా ఆయన ఆదర్శంగా వుండటానికి ప్రయత్నించారు. అయితే అంబేద్కర్ అందుకు భిన్నంగా పాకీ వృత్తి లేకుండా పోవాలనీ, ఎవరైనా సరే ఆ పని చేయకూడదనేది తన అభిమతమని చెప్పారు. అయితే ఆ విధమైన స్పృహ సమాజంలో రావడానికి చాలా కాలం పట్టింది. 1993 జూన్ 5న గాని పార్లమెంటు ఆ విధమైన చట్టం చేయలేదు.

అయితే ఆ తర్వాత కాలంలో కూడా పాత తరహా దొడ్ల నిర్మాణం నిలిచి పోలేదు. గ్రామాల సంగతి అలా వుంచి పట్టణాలు నగరాలలో కూడా మలాన్ని మురికిని చేతులతో ఎత్తివేయవడం జరుగుతూనే వుంది. స్వంతంగా సెప్టిక్ లెట్రిన్లు కట్టుకునే శక్తి లేని వారు ఒకే గదిలో బతికే వారు, చిన్న పూరిపాకలో బతుకు వెళ్లదీసేవారు, అదికూడా లేకుండా ఫుట్‌పాత్‌లపై జీవించేవారు కోట్ల సంఖ్యలో వుండటం ఇందుకు ప్రధాన కారణం. వీరికి సామూహిక దొడ్ల ఏర్పాటు అరకొరగా వుంటుంది. అవి కూడా సరిగ్గా నిర్వహించరు. నిర్మాణం ఏ పద్ధతిన జరిగినా నీళ్లు వుండక పోవడంతో చివరకు వాటిని మనుషులే శుభ్రం చేయవలసి వస్తుంది. ఇక మూసుకు పోయిన డ్రైనేజీలను ఖాళీ చేయించాలంటే పారిశుధ్య కార్మికులు మ్యాన్‌హోల్‌లోకి దిగి విష వాయు దుర్గంధంలో మునిగి తేలవలసిందే. ఈ క్రమంలో ప్రాణాలు కోల్పోయిన వారు కూడా వున్నారు. నలభయ్యవ దశకం నుంచి కమ్యూనిస్టు నాయకులు ఇతరులు మున్సిపల్ కార్మిక సంఘాలను స్థాపించి అనేక హక్కులు సాధించినప్పటికీ ప్రభుత్వాల ప్రతిస్పందన అంతంత మాత్రంగానే వుంది. వారికి ఉద్యోగ భద్రత కూడా కల్పించని దుస్థితి. అరకొర పారిశుధ్యం వల్ల దేశానికి ఏటా పదివేల కోట్ల నష్టం కలుగుతుందని ఒక అంచనా.

ఈ పుస్తక రచయితలు ఈ మొత్తం చరిత్ర క్రమాన్ని రేఖామాత్రంగా తెలియజేయడంతో పాటు పాకీ వృత్తిలో మగ్గిపోతున్న పలువురిని ఇంటర్వ్యూ చేసి వారి మనోభావాలను కూడా గ్రంథస్తం చేశారు. అలాగే ఈ సమస్యతో ముడిపడి వున్న అధికారులు, సులభ్ వంటి సంస్థ నిర్వాహకులను కూడా కలిసి మాట్లాడి వారి అనుభవాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపాలిటీలు గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో పాకీ వారు నిర్వహించే సామూహిక దొడ్ల సంఖ్య 25,762 కాగా వ్యక్తిగతంగా అలాటివి దాదాపు మూడు లక్షల వరకూ వున్నాయని అంచనా. అంటే ఇప్పటికీ ఇది పెద్ద సమస్యగానే వుందన్నది స్పష్టం. తరాలు మారుతున్న కొద్ది ఈ పని చేయడం ఇష్టం లేక గౌరవనీయమైన పునరావాసం దొరక్క ఆ కుటుంబాలు పడుతున్న క్షోభను వారి మాటల్లోనే తెలుసుకోవడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుంది.

అసలు ఇలాటి విషయంలో పుస్తకాన్ని అందించడమే అభినందనీయం. పాకీ పిల్ల గురించి రాసిన కరుణశ్రీ రాసినా, ముల్క్ రాజ్ ఆనంద్ అన్‌టచబుల్ నవల అందించినా అందుకు గాంధేయ వాదమే ప్రేరణ. వాటిలో సానుభూతి కనిపించినంతగా సామాజిక దృష్టి గోచరించదు. కాని ఈ పుస్తకం అందుకు భిన్నంగా సమస్యను సాకల్యంగా చర్చిస్తుంది. ఒక వేళ ఇప్పుడు ఈ సమస్య అంత తీవ్రంగా లేదనుకునే వారు కూడా సమాజంలో భాగమైన ఒక వర్గంపట్ల అధిపత్య కులాలు అధికార వర్గాలు ఎంత అమానుషంగా వ్యవహరించాయో తెలుసుకోవడానికైనా దీన్ని చదవడం అవసరం. సమస్యను అనేక కోణాల నుంచి చిత్రించినా క్రమబద్ధమైన రచనా ప్రణాళిక లేకపోవడం కొరతగా వుంది. ముందు ముందు దాన్ని కూడా సరిదిద్దుకోవడం జరుగుతుందని ఆశించాలి.

మాకొద్దీ
చండాలం
గీతా రామస్వామి, విమల
వెల: 15/-, పేజీలు:127
ప్రతులకు: హైదరాబాద్ బుక్ ట్రస్ట్, ప్లాట్ నెం. 85, బాలాజీనగర్, గుడిమల్కాపూర్, మెహిదీపట్నం, హైదరాబాద్.

*





యాజీవ్



పొగకమ్మిన భవిష్యత్తు

20 మంది పొగతాగేవారిని, అంతే మంది పొగతాగని వారినీ ఎంపిక చేసి, వారి రక్తంలోని సీరంని విశ్లేషించారు. న్యూట్రోఫిల్‌గా ఇంకా మార్పు చెందని మూలకణాలని గమనిస్తే, నికోటిన్ ఉన్న కణాలు తమ ప్రాథమిక పని అయిన వ్యాధి కారకాలను నిర్మూలించడంలో వెనకబడి ఉన్నట్టు తెలిసింది. నికోటిన్ వల్ల ఆ కణాలలో కావలసినంత 'ఆక్సిడేటివ్ బర్స్ట్' లేదని తేలింది. ఈ చర్యవల్లే అవి బ్యాక్టీరియాని చంపగలవు. ఈ ఫలితాలు నికోటిన్‌కీ, వ్యాధి నిరోధక శక్తి క్షీణించడానికీ ఉన్న సంబంధాన్ని నిర్ధారించాయి.



పొగరాయుళ్ళకి మరింత దుర్వార్త, వాళ్ళు పీల్చే క్యాన్సర్ 'కడ్డీ' శరీరంలోని వ్యాధినిరోధక శక్తిని బలహీనపరచి, బ్యాక్టీరియా దాడులను పెంచుతుందని తెలిసింది. కాబట్టి 'పొగ తాగితే కాన్సర్ ఎప్పటికో వస్తుంది' అని తేలిగ్గా ఊది పారేసే వాళ్లకు చేటుకాలం దాపురించినట్టే.

ఆమాటకొస్తే పొగతాగేవారు అనేక వ్యాధులకు గురవుతారనీ, అందుకు కారణం సిగరెట్‌లోని అనేక విషపదార్థాలే అనీ ఇంతకు ముందే తెలుసు. ఇప్పుడు తాజాగా తెలిసిందేమంటే పొగాకులోని నికోటిన్ వల్ల రక్తంలోని న్యూట్రోఫిల్‌లు ప్రభావితమౌతాయి. న్యూట్రోఫిల్‌లు రక్తంలో ఉండే తెల్ల రక్తకణాల్లో ఒక రకం. అవి శరీర వ్యాధి నిరోధకతలో తోడ్పడతాయి. నికోటిన్ వల్ల ఈ కణాలు సూక్ష్మజీవులను వెదికి, వెంటాడి నిర్మూలించే శక్తిని కోల్పోతాయి.

అన్ని తెల్లరక్తకణాల లాగే న్యూట్రోఫిల్‌లు కూడా మన ఎముకల 'మజ్జ'లోనుండే వస్తాయి. బ్యాక్టీరియా దాడికి మొట్టమొదట స్పందించేది అవే. ఎముకల మజ్జలోని మూలకణాల నుండి అవి కణవిభజన ద్వారా ఏర్పడి, తమ ప్రత్యేకతను సాధించే క్రమంలో నికోటిన్ ఏ విధంగా ప్రభావం చూపుతుందో ఇంతకు ముందు వరకూ తెలియరాలేదు.

యుకె, కెనడా, అమెరికా దేశాల . శాస్త్రవేత్తలు సరిగా ఈ విషయంపైనే పరిశోధన ప్రారంభించారు. మూలకణాలు న్యూట్రోఫిల్‌లుగా మార్పు చెందే క్రమాన్ని నికోటిన్ ఎలా అడ్డుకుంటుందో తెలుసుకోవడం వారి లక్ష్యం. వారి పరిశోధనా ఫలితాలను గత నెల ప్రకటించారు.

20 మంది పొగతాగేవారిని, అంతే మంది పొగతాగని వారినీ ఎంపిక చేసి, వారి రక్తంలోని సీరంని విశ్లేషించారు. న్యూట్రోఫిల్‌గా ఇంకా మార్పు చెందని మూలకణాలను గమనిస్తే, నికోటిన్ ఉన్న కణాలు తమ ప్రాథమిక పని అయిన వ్యాధి కారకాలను నిర్మూలించడంలో వెనకబడి ఉన్నట్టు తెలిసింది. నికోటిన్ వల్ల ఆ కణాలలో కావలసినంత 'ఆక్సిడేటివ్ బర్స్ట్' లేదని తేలింది. ఈ చర్యవల్లే అవి బ్యాక్టీరియాని చంపగలవు. ఈ ఫలితాలు నికోటిన్‌కీ, వ్యాధి నిరోధక శక్తి క్షీణించడానికీ ఉన్న సంబంధాన్ని నిర్ధారించాయి.

ఈ ఫలితాలు మన దేశానికీ ఎంతో ప్రధానమైనవి. ఇటీవలి కాలంలో కేంద్ర ఆరోగ్యమంత్రి అన్బుమణి రామదాస్ పొగతాగడంపై ప్రచ్ఛన్న యుద్ధం చేపట్టారు. త్వరలో కేంద్రం నుండి పొగాకు వ్యతిరేక ప్రచారం రానుంది. శాస్త్రీయ అంచనాల ప్రకారం 2010 తరువాత పొగపీల్చడం కారణంగా ఏటా ఒక మిలియన్ మరణాలు జరగవచ్చు. యూనివర్సిటీ ఆఫ్ టొరంటోలోని సెంటర్ ఫర్ గ్లోబల్ హెల్త్ రీసెర్చ్ ఫిబ్రవరిలో ప్రచురించిన నివేదిక పొగాకు వల్ల మరణాల దిశలో ఇండియా వేగంగా వెళ్తోందని తెలిసింది

*

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్

ఫోన్ నెం:9390044031

ఏదీ చేయలేకపోతున్నా...

నేను స్పోర్ట్స్ ప్రాక్టీస్ చేస్తుంటాను. నాకు వివాహం అయ్యింది. ఒక బాబు వున్నాడు. నాకు గత సంవత్సరం నుండి ఏదో తెలియని మానసిక ఆందోళన కలుగుతోంది. ఎక్కువగా రన్నింగ్ చేయలేకపోతున్నాను. దయచేసి నా ఈ విపరీత ఆలోచనలకు, నిద్రలేమికి, పిచ్చి పిచ్చి కలలు రావటానికి, నరాల బలహీనతల వంటి సమస్యలకు పరిష్కారం తెలియజేయండి.

రఘు, కొండాపురం

మనిషి జీవించే సామాజిక పర్యావరణ పరిస్థితులలో ఏర్పడే పలు పరిణామాలు స్ట్రెస్‌కు కారణాలుగా నిలుస్తాయి. మనిషి జీవితం రెండు రకాలు. సామాజిక జీవితంలో మనిషి సంచరించే పలు ప్రదేశాలు, వ్యక్తిగత జీవితంలో ముడిపడివున్న పర్యావరణ ప్రదేశాలు. ఇవి లోపించినప్పుడు జీవితం దుర్భరమవడమేకాక, సుదీర్ఘమైన ఒత్తిడికి గురవుతారు. ఒత్తిడి ఎక్కువయినప్పుడు మీరు చెప్పిన సమస్యలు ఏర్పడడం సహజం. కాబట్టి మీ ఎదురుగా వున్న సవాళ్లను మార్చవలసిన అవసరం వుందా లేక మరింత పెంచుకోవలసిన అవసరం వుందా అనేది తేల్చుకోండి. మీ శక్తి సామర్థ్యాలను కూడా సరిగ్గా అంచనా వేయగలగాలి. మీలో ఒత్తిడి ఎంత వరకు ఉందో గమనించండి. ఒత్తిడిని ఎదుర్కొనడానికి తగిన పాజిటివ్ వైఖరి అలవర్చుకోండి. యోగా, సెల్ఫ్ హిప్నసిస్, ఎన్.ఎల్.పి. మెడిటేషన్, శ్వాస సంబంధ వ్యాయామం, రిలాక్సేషన్ టెక్నిక్స్ రోజూ ప్రాక్టీస్ చేయండి. కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సహకారం తీసుకొని చేయండి.

ఎక్కడున్నావంటూ ఒకటే గొడవ

నా భార్యకు నేనంటే చాలా ప్రేమ. తనంటే నాకూ ఇష్టమే. కాని అరగంటకోసారి ఫోన్ చేసి నేను ఎక్కడవున్నాను, ఏం చేస్తున్నాను, ఏ టైంకి వస్తున్నాను వంటి ప్రశ్నలు వేసి చెప్పమంటుంది. నాకు పని ఒత్తిడి ఎక్కువగా వుండి చెయ్యలేకపోతాను. ప్రతి రోజు గొడవే. బెదిరిస్తుంది. పిల్లలు బాగా బెదిరిపోతున్నారు. సలహా ఇవ్వగలరు?

జాన్, బోరబండ.

రిలేషన్‌షిప్ స్కిల్స్ ఏర్పరచుకోవడం ద్వారా మానవ సంబంధాలను మరింతగా పెంపొందించుకోవచ్చు. మీ

భార్యకు వ్యక్తిగత, వుద్యోగ సహకారాన్ని అందివ్వండి. దీని మూలంగా ఇరువురి మధ్య అనుబంధం పెరుగుతుంది. మీ భార్య మనోభావాలను స్పష్టంగా చెప్పటానికి అవకాశమివ్వండి. మీరు ఎంత బిజీగా పని చేస్తున్నారో తెలియజేయండి. మిమ్మల్ని ఎక్కువగా అనుమానిస్తుంటే మానసిక వైద్య నిపుణుల దగ్గరకు తీసుకువెళ్లండి. 'అదేం లేదు' అనుకుంటే ఇద్దరూ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్‌ని కలవండి.

ఆసక్తి పెరగాలంటే ....

నేను ఇంటర్ సెకండ్ ఇయర్‌లోకి వచ్చాను. ఇంటర్ ఫస్టియర్‌లో ఒక సబ్జెక్టు వుంది. దానిమీద అసలు ఆసక్తి ఉండటం లేదు. ఆసక్తి పెరగాలంటే ఏం చెయ్యాలి? మంచి సలహా ఇవ్వగలరు.

రమేష్, బెంగుళూరు.

ఆసక్తి అనేది మానసికంగా మనం పొందే సౌఖ్యం. మనసుకు ఆనందాన్ని, తృప్తిని అందించే ఒక మానసిక అనుభవంతో సరిపోల్చగల సాన్నిహిత్యం గల అంశాలన్నీ మనకు ఆసక్తిని కల్గిస్తూనే వుంటాయి. సాన్నిహిత్యం గల అంశాలపై మనకు ఆసక్తి రావడం అనేది దానంతట అదే జరుగుతుంది. కాని మనకు ఏ మాత్రం ఇంట్రెస్ట్ లేని విషయంపైన ఆసక్తి కలగాలంటే ఇవి ప్రాక్టీస్ చేయాలి. ప్రతిది నాకు ఇంట్రెస్టింగ్ గానే వుంటుంది. అని సెల్ఫ్ హిప్నాసిస్ చేసుకో. చప్పగా వుండే అంశంలో కూడా ఏదో ఒక కొత్తదనం వెదికి పట్టుకోవడానికి ప్రయత్నం చేయాలి. కొత్త విషయాన్ని నేర్చుకుంటున్నామనే కుతూహలాన్ని పెంచుకోవాలి. వివిధ అంశాలను నేర్చుకోవాలనే తపన పెంచుకోవాలి. ఏ విషయాన్నయినా సరే మీకు ఇష్టం వున్నా లేకపోయినా దానిపై ఇంట్రెస్ట్ పుడుతుందని ఆటోసజెషన్ ఇచ్చుకోవాలి. ఒక్క సబ్జెక్టును పూర్తి చేయడం వలన సెకండియర్ మరింత సులభంగా చదవగలననే ఉద్దేశంతో చదవండి. అప్పుడు చదివేది సులభంగా అర్థం అవుతుంది. చక్కగా పరీక్ష రాయగలుగుతారు. ❋

కె. అంజన

కిషన్ కిరీటంలో స్వర్ణ కమలం



పేరు : కిషన్ శ్రీకాంత్
వయసు : 12 సంవత్సరాలు
మాతృభాష : కన్నడ
సొంత ఊరు : బెంగుళూరు
అంతగా ఇష్టం లేనిది : ఆడుకోవడం
ఇష్టపడేది : పనిచేయడం
ఇష్టమైన సినిమా : హిందీలో-కభీ ఖుషీ కభీ ఘమ్, ఇంగ్లీషులో- ఐ...రోబో, జురాసిక్ పార్క్
నటించిన చిత్రాలు : 28
దర్శకత్వం వహించిన చిత్రం: కేరాఫ్ ఫుట్‌పాత్
తాజాగా అందుకున్న అవార్డు: ఉత్తమ బాలల చిత్ర దర్శకుడుగా జాతీయ అవార్డు
అంతర్జాతీయ గుర్తింపు : అతి పిన్న దర్శకుడుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం
చిన్నచితక అవార్డులు, గుర్తింపులు (పై రెంటితో పోలిస్తే) : చాలా!
లక్ష్యం : త్రీడీ గ్రాఫిక్ ఇంజనీర్ కావడం, దర్శకత్వం వహించడం

కిషన్ శ్రీకాంత్ చిన్నవాడే అయినా చిత్రపరిశ్రమకు సుపరిచితుడు. కొత్తగా పరిచయం చేయనవసరం లేనివాడు. మామూలుగా అయితే కిషన్ వయసు పిల్లలు స్కూలుకు వెళ్లడానికి, తోటివారితో...ఆటవస్తువులతో ఆడుకోవడానికి ఆసక్తి కనబరుస్తుంటారు. లేదా తాజాగా విడుదలైన హారీ పోటర్ సినిమా చూడ్డానికి, పార్క్‌లో బంతితో ఆడుకోడానికి ఉబలాటపడుతుంటారు. కానీ కిషన్ అలాంటివాడు కాదు. ఏదో ఒకటి ప్రత్యేకంగా, భిన్నంగా చేయాలనుకుంటాడు. అనుకోవడమే కాదు. చేసి చూపించాడు కూడా. సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం రోడ్లు తప్ప ఎటువంటి చిరునామా లేని వీధిబాలల జీవితంపై స్వీయ దర్శకత్వంలో 'కేరాఫ్ ఫుట్‌పాత్' చిత్రం తీసి పిన్నలు, పెద్దల చేత 'ఔరా' అనిపించాడు. చిత్రవిమర్శకులతో శభాష్ అనిపించుకున్నాడు. జీవితకాలంలో ఒక్కసారైనా జాతీయ అవార్డు అందుకోవాలని కలలు కనని నటీనటులు వుండరు. అలాంటిది పిన్నవయస్కుడైన కిషన్ ... 2006వ సంవత్సరానికిగాను ఇటీవల ఇచ్చిన 54వ జాతీయ చలనచిత్ర అవార్డును (స్వర్ణకమలం+ లక్షా యాభైవేల రూపాయల నగదు) సైతం అందుకున్నాడంటేనే ఆ పిడుగు ప్రతిభాపాటవాలను అర్థంచేసుకోవచ్చు. ప్రాంతీయ, బాలీవుడ్ తారలు, దర్శక నిర్మాతలు ఒకే వేదిక మీద అందుకునే ఆ అవార్డులకు వున్న ప్రాధాన్యత అలాంటిది మరి.

తల్లిదండ్రుల ప్రోత్సాహం

కిషన్ తల్లి శైలజ. సంగీత దర్శకురాలు. కొన్ని చిత్రాలకు దర్శకత్వం కూడా చేశారు. తండ్రి శ్రీకాంత్ రాయలు. అసిస్టెంట్ కమిషనర్. చెల్లెలు కిరణ్. కిషన్ దర్శకత్వం వహించడంలో తల్లిదండ్రులు అందించిన తోడ్పాటు చాలానే వుంది. దర్శకత్వం, కథ, స్క్రీన్‌ప్లేకి సంబంధించిన పుస్తకాలు, డీవీడీలను హాలీవుడ్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ నుంచి తెచ్చిచ్చారు. అంతేకాకుండా ఆ పుస్తకాలను చదివి అర్థమయ్యేలా ఓపిగ్గా వివరించింది తల్లి. అలా సొంత కథ, స్వీయ దర్శకత్వంతో తనే ప్రధాన పాత్ర పోషించి చిత్రాన్ని తీసేశాడు.

నాలుగేళ్లకే నటన

కిషన్ నాలుగేళ్ల వయసులో మొట్టమొదటిసారిగా మొహానికి రంగు పులుముకొని కెమెరా ముందుకు వచ్చిన పిడుగు. తొలి చిత్రం 'గ్రామదేవత'. ఇప్పటికి 28 చిత్రాల్లో నటించాడు. ప్రేక్షకాదరణ పొందిన వెయ్యి ఎపిసోడ్ల కన్నడ సీరియల్‌లోనూ చేశాడు. బాలనటుడిగా తనకు బాగా పేరు తెచ్చిపెట్టిన చిత్రం మాత్రం 'జోగి'.

తొమ్మిదేళ్లకే దర్శకత్వం

ఆరేళ్ల వయసులో తండ్రితో కలిసి వెళ్తుండగా జరిగిన

సంఘటనకు ప్రేరణే 'కేరాఫ్ ఫుట్‌పాత్' సినిమా. ఆరోజు ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర న్యూస్ పేపర్లు అమ్ముతున్న కొందరు వీధిబాలలను చూశాడు కిషన్. స్కూలుకు వెళ్లకుండా... వాళ్లు అలా పేపర్లు ఎందుకు అమ్ముతున్నారో ఆ చిన్నారికి అర్థంకాలేదు. అదే తండ్రిని అడిగాడు. వాళ్లకు అమ్మానాన్న లేరని, బతకడం కోసం ఆ పని చేస్తున్నారని ఆయన చెప్పారు. ఆ మాటలు కిషన్‌ను నిజంగా బాధించాయి. అప్పుడు వాళ్లతో మాట్లాడి ఒక చిన్న కథ రాసుకున్నాడు. వాళ్ల నాన్న దాన్ని తన స్నేహితులకు చూపించారు. వాళ్లు కథ చదివి కిషన్‌ను మెచ్చుకోవడమే కాకుండా స్వీయ దర్శకత్వంలోనే సినిమాగా తీస్తే బాగుంటుందని సూచించారు. అలా తొమ్మిదేళ్ల వయసులో మెగాఫోన్ అందుకున్నాడు కిషన్. బాలీవుడ్ నటుడు జాకీష్రాఫ్, హాస్య నటుడు సౌరవ్ శుక్లా, జాతీయ అవార్డు గ్రహీత తార వంటి వారితో వీధిబాలల జీవితంమీద చిత్రం తీశాడు. పైగా ఆచిత్రంలో ప్రధాన పాత్రను తనే పోషించాడు.



'కేరాఫ్ ఫుట్‌పాత్' కథ టూకీగా...

రెండుగంటలకు పైగా నడిచే ఈ చిత్ర కథ ఓ వీధి బాలుడి చుట్టూ తిరుగుతుంది. ఈ పిల్లవాడు తొమ్మిదేళ్ల వయసులో ఏడవ తరగతి, పదేళ్ల వయసులో పదవ తరగతి పాసవుతాడు. అదీ స్కూలుకు వెళ్లకుండా. ఇదంతా ఎలా సాధ్యమైందనేది కథలోని కీలకాంశం. పలు ప్రాంతీయ భాషల్లోకి డబ్ చేసిన ఈ చిత్ర నిర్మాత మరెవరో కాదు కిషన్ తల్లి శైలజే. పబ్లిసిటీతో సహా చిత్ర నిర్మాణానికి అయిన ఖర్చు 75 లక్షల రూపాయలు.

మరి చదువో...

'అటు నటన...ఇటు దర్శకత్వం...మరి చదువు అటకెక్కదా?!' అనిపిస్తుంది కిషన్ గురించి చదువుతుంటే. తండ్రి సెలవు చీటీరాసి సంతకం చేసిస్తాడు. స్కూల్లో టీచర్ హాజరు వేస్తుంది. ఇంకా స్నేహితులు నోట్సులు ఇస్తారు. కిషన్‌కు ఖాళీ వున్నప్పుడు టీచర్లు స్పెషల్ క్లాసులు ఇస్తారు. మొత్తంమీద 90 శాతంపైగా మార్కులు సంపాదిస్తుంటాడు. "చదువు పూర్తి చేసినవాడే నిజమైన దర్శకుడు. పైగా ఒక చిత్రం తీయాలంటే...భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం, సాంఘీక, పౌర శాస్త్రం...అన్నీ తెలిసుండాలి" అని తన తండ్రి అన్న మాటలు ఎప్పుడూ కిషన్ మనసులోనే వుంటాయి. అందుకే చదువును ఏమాత్రం నిర్లక్ష్యం చేయడు. ❇



కేరాఫ్ ఫుట్‌పాత్‌లో ఓ దృశ్యం

అమ్మా నాన్న చెల్లితో కిషన్

జి. ఎల్. నరసింహారావు

హైకోర్టు న్యాయవాది, 9848994240

కాలేజీలో కొడుతున్నారు

నేను ఇంటర్ విద్యార్థిని. కార్పొరేట్ కళాశాలలో చదువుకుంటున్నాను. మా లెక్చరర్లు మమ్మల్ని బాగా కొడుతున్నారు. ఈ విషయం మా పేరెంట్సుకి తెలియవద్దంటారు. బాధ భరించలేకుండా వున్నాం. మేము జైలు జీవితంలాగానే భావిస్తున్నాం. మాకు ఏమైనా మార్గం చూపెడతారా!

మీ తమ్ముడు, విశాఖ.

లెక్చరర్లు కొడుతున్నారని బాధపడడం కాదు. వాళ్లకు కొట్టవలసిన అవసరాన్ని కల్పించినందుకు మీరు బాధపడాలి. మిమ్మల్ని మీరు సంస్కరించుకోవాలి. చదువుకోవాలి. అయినా కార్పొరేట్ సంస్కృతితో కాలేజీల్లో కొడుతున్నారు, బలవంతంగా చదువులు రుద్దుతున్నారు. తల్లి దండ్రుల ఆశలను వాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. చిన్న పిల్లవాణ్ణి కూడా, తల్లిదండ్రులు సైతం కొట్టకుండా చట్టం ఉంది. ఈ సమాచారాన్ని పోలీసులకివ్వండి. కేసు పెడతారు. లేదంటే స్టూడెంట్ యూనియన్ నాయకులకు చెప్పండి. వారు మేనేజిమెంట్ వారితో మాట్లాడతారు. అన్నింటికన్నా మీరు చదువుకోవడం మరచిపోవద్దు. వేరే యావగేషన్స్ పెట్టుకోవద్దు.

నా భార్య పాలసీ డబ్బు నాకు రాదా?

నాకు ఆరు నెలల క్రితం వివాహం అయ్యింది. నా భార్య ఉద్యోగస్తురాలు. ప్రయివేటు కంపెనీలో పనిచేస్తూ ఆరోగ్యం బాలేక చనిపోయింది. మా వివాహానికి ముందే పాలసీ చేసింది. దాంట్లో నామినీగా తల్లి పేరు పెట్టింది. పెళ్ళయిన తర్వాత ఇంకా మార్చలేదు. కంపెనీ క్లయిమ్ అమౌంట్ నామినీకి మాత్రమే ఇస్తామంటున్నారు. నేనేం చేయాలి. నాకు హక్కు లేదా? తెలుపగలరు.

కమల్, ఖమ్మం.

భార్య ఆస్తి భర్తకు, భర్త ఆస్తి భార్యకు వారి తదనంతరం చెందుతుంది. నామినీని పెట్టిన సందర్భంలో వివాహం కాలేదు. కావున నామినీగా తల్లిదండ్రుల పేరు పెట్టినట్లుగా మీ మ్యారేజ్ సర్టిఫికెట్లు పెట్టి సక్సెషన్ పిటిషన్ కోర్టులో వేసుకోండి. అన్ని క్లయిమ్‌లకు మీరు కూడా ఒక హక్కుదారు కాగలుగుతారు. అలా అని ఆమె తల్లిదండ్రులకు హక్కులేదని కాదు. వారికి కొంత శాతం హక్కు వుంటుంది. ఆరు నెలలే అయ్యిందంటున్నారు. మీరు మళ్లీ పెళ్లి చేసుకొనే అవకాశం వుంది. ఆమె క్లయిమ్ ఆమె తల్లిదండ్రులకే చెందటం ధర్మం! ఆ తీరుగా ఆలోచించండి.

"నిరంతరం" సాహిత్య సంచరి సప్తతి జ్ఞాపిక

'నిరంతరం' ప్రత్యేక సంచిక

ప్రజాకవి డా॥ అద్దేపల్లి రామమోహన్‌రావు గారి సప్తతి పూర్తి ప్రత్యేక సంచిక

పేజీలు:158, వెల: లేదు, ప్రతులకు: అద్దేపల్లి సాహిత్య ఫౌండేషన్, 3-5-మధురానగర్, కాకినాడ.

గొప్ప కవిత్వం రాసే వాళ్లున్నారు. గొప్ప విమర్శ రాసే వాళ్లున్నారు. రెండూ ఒకే స్థాయిలో రాయగల వారు ఏ కొద్ది మందో కనిపిస్తారు. ఆ కోవకు చెందిన వారు డా॥ అద్దేపల్లి రామమోహన్ రావు. వారి 70వ జన్మదినోత్సవ అభినందన సందర్భంలో ప్రముఖ కవి విమర్శకులు, రచయితలు అయిన ఎస్. ఆర్. పృథ్వీ జి. సుబ్బారావు సంపాదకత్వంలో "నిరంతరం" పేరుతో అద్దేపల్లి వారి అభినందన సంచిక వెలువడింది. ఈ సంచికలో డా॥ సి.నా.రె., డా॥ గోపి, తంగిరాల, డా॥ గరికపాటి నరసింహారావు, డా॥ ఎస్.వి. సత్యనారాయణ, కాళీపట్నం రామారావు, శీలావీర్రాజు, అంపశయ్య నవీన్, అదృష్ట దీపక్, డా॥ ద్వా.నా.శాస్త్రి, డా॥ వాసా ప్రభావతి, డా॥ పి. జయప్రద, డా॥ వేదుల శ్రీరామ శర్మ, బద్ది నాగేశ్వర రావు, కోసూరి గాంధీ, దాట్ల దేవదానం రాజు, షేక్ కరీముల్లా, డా॥ రూప్ కుమార్ డబ్బీకార్, డా॥ ఆలూరి విజయలక్ష్మి, మాకినీడు సూర్య భాస్కర్, డా॥ బోయిన వెంకటేశ్వరరావు, డా॥ ధేనువు కొండ శ్రీరామ్మూర్తి లాంటి కవులు, రచయితలు, సాహితీవేత్తలు....అద్దేపల్లి, వారి సాహితీ కృషి, వారితో అనుబంధం గురించి అనేక అంశాలు... వ్యాస, కవిత, పద్య రూపంలో అందంగా అక్షరీకరించారు.

సెప్టెంబర్ 6, 1936 సంవత్సరం సుందర్రావు, రాజరాజేశ్వరి దంపతులకు చింతగుంట పాలెం (బందరు)లో అద్దేపల్లి జన్మించారు. అద్దేపల్లి లక్ష్మణస్వామి, మునిమాణిక్యం నరసింహారావు తొలి ఉపాధ్యాయులు చోడవరపు జానకిరామయ్య, కుప్పా ఆంజనేయశాస్త్రి, వేదాంతం రామచంద్రరావు (ఆంగ్లం) దగ్గర అభ్యసించిన అద్దేపల్లి... విశ్వనాథ వారి "తెరచిరాజు' ఆంధ్రపత్రికలో సీరియల్ చదవడంతో ఆయనపై అభిమానం పెరిగింది. వేయి పడగలు చదవడం అప్పుడు జరిగింది. 'కవిత్వం నేను ఆరాధించే కవుల్లోంచి రాకూడదు... నే అనుభవించే జీవితంలోంచి రావాలి అని అర్థం అయ్యింది' అంటారు అద్దేపల్లి.... "ఒకసారి పార్క్ లైబ్రరీలో ఒక పుస్తకం చూపించి.... అది ఇమ్మని లైబ్రేరియన్‌ని అడిగాను... (ఆ పుస్తకం నేను రాసిందే). అప్పుడు లైబ్రేరియన్ 'ఆ పుస్తకం నీకేం అర్థం అవుతుంది?" ఏదైనా కథల పుస్తకం తీసుకో అన్నాడు(ట)?" ఇది భలే ఆశ్చర్యకర సంఘటన.

1966లో ఆంధ్రప్రభలో 'శ్రీశ్రీ మహా ప్రస్థానం' పై వ్యాసాలు రాశారు. అద్దేపల్లి... చాలామంది అభ్యుదయ కవులు అద్దేపల్లిపై ఆక్రోశం, ఆగ్రహం, (సాహిత్యపరంగా) వెళ్ళగక్కితే రా... రా... లాంటి మార్క్సిస్టు విశ్లేషకులు.. విమర్శనాస్త్రాలు సంధిస్తే స్వయంగా శ్రీశ్రీనే ఒక ముఖ్య విషయంలో అద్దేపల్లి విమర్శలతో ఏకీభవించి ప్రకటన చేశారు. ఇదో చరిత్ర. శ్రీశ్రీ కవితా ప్రస్థానం, సాహిత్య సమీక్ష, జాషువా సాహితీ సమీక్ష, కుందుర్తి కవిత, మినీ కవిత, అభ్యుదయ విప్లవ కవిత్వాలు, సిద్ధాంతాలు, శిల్పరీతులు... లాంటి విమర్శనాగ్రంథాలు రాసిన అద్దేపల్లి అంతర్జ్వాల, మధుజ్వాల, గోదావరి నా ప్రతిబింబం, రక్తసంధ్య, మెరుపుపువ్వు, అయినా ధైర్యంగానే, పొగచూరిన ఆకాశం' లాంటి కవితా సంపుటాలు వెలువరించారు. "అద్దేపల్లి తెలుగు గజల్ సీడీ"ని ఆవిష్కరింపచేశారు. ఎందరో యువకవులకు, కవయిత్రులకు వారి పుస్తకాలకు వారి పుస్తకాలకు "ముందు మాటలు" రాశారు. 'అభ్యుదయ విప్లవ కవిత్వాలు, సిద్ధాంతాలు శిల్ప రీతులు" తెలుగు విశ్వవిద్యాలయం ద్వారా రీసెర్చ్ పిహెచ్‌డి డిగ్రీ చేశారు. జీవితాన్ని, కవిత్వాన్ని నిబద్ధంగా అన్వయించుకొని, రాజీ లేకుండా, రచనలో జీవితంలో.... సప్తతిని దాటిన అద్దేపల్లి యువకవులకు నిత్య మార్గదర్శి, నిగర్వి, 'స్నేహశీలి' తొలినాళ్లలో తెలుగు ట్యూటర్‌గా 1971 నుండి కాకినాడ ఎంఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా పాతికేళ్ళపాటు పని చేశారు. "సాహిత్యంలో దళితాన్ని ఆదిలోనే సమీక్షించిన అద్దేపల్లి" (పేజీ 126) అంటారు భూపతి. "నా వస్తువు సామాజిక ప్రగతిశీల మయింది. నా చందస్సు వచన కవిత అయ్యింది" అనే అద్దేపల్లి వారి కవితా సంపుటాలపై నేడు పరిశోధనలు సాగుతున్నాయి. ఇది గొప్ప విషయం. "రాగద్వేషాలకు అతీతంగా సాహిత్యాన్ని మూల్యాంకన చేయగల్గిన ఒకరిద్దరు తెలుగు విమర్శకుల్లో ప్రథములు అద్దేపల్లి. 'నేను వారి అభిమానిని' అన్న వారిలోడా॥ గుంటూరు శేషేంద్రశర్మ, డా॥ నాగభైరవ కోటేశ్వరరావు లున్నారు. అద్దేపల్లి గ్రంథాలపై పత్రికల సమీక్షలు, ప్రముఖుల ఆ అభిప్రాయాలు వేస్తే బాగుండేది. అద్దేపల్లివార్కి ఆరంభంలో (తొలినాళ్లలో) ప్రాచీన కవులలో తిక్కన, పింగళి సూరన.... ఆధునికులలో విశ్వనాథ కృష్ణశాస్త్రి, రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రియతములై నిలిచారు. క్రమంగా జీవిత గమనం, అధ్యయనం ఆయనను సామాజిక సంఘర్షణ కవిత్వానికి అభిముఖులుగా చేశాయి. వి.ఎస్.ఆర్.ఎస్. సోమయాజులు అద్దేపల్లి వారితో చేసిన ఇంటర్వ్యూ (ముఖాముఖి) పేజీ 82 ఈ గ్రంథానికి, పాఠకులకు, యువకులకు ఎంతో ప్రయోజనకరమైంది. ముఖ్యమైంది.

- తంగిరాల చక్రవర్తి



అట్టడుగు నుంచి అగ్రస్థానం వరకు...

(కుమార్ షిండే జీవితం)

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

వెల:50/-

పేజీలు:65

ప్రతులకు:

అలకనంద ప్రచురణలు

59-6-15, కంచుకోట వీధి,

మేరిస్ స్టెల్లా కాలేజి ఎదురుగా, విజయవాడ

520008.

మనసు పుస్తకం

అరుణా మోహన్

వెల:50/-

పేజీలు:96

ప్రతులకు:

అలకనంద ప్రచురణలు

59-6-15, కంచుకోట వీధి,

మేరిస్ స్టెల్లా కాలేజి ఎదురుగా,

విజయవాడ 520008.



కుర్సీ కా కమాల్

ఏంటలా దిమ్మెరపోయి చూస్తున్నారు?! కళ్లెదురుగా వున్నవన్నీ కుర్చీలేనండీ బాబూ! 'ఏదీ ఆ బండరాళ్ల మాదిరిగా ఉన్నవి, పగిలిపోయిన కప్పసాసరులాగా ఉన్నవి కూడానా!' అనుకుంటున్నట్టుందే! 'కొత్తొక వింత పాతొక రోత' అని ఎవరో ఎప్పుడో అన్నార్లెండి. ఈ మధ్య కొట్టుకొచ్చిన ఐటీ బూమ్‌లో ఇలాంటి వాటిని జనాలు ఎగరేసుకు పోతున్నారు. అందుకే కుర్చీల కంపెనీలు కూడా కాళ్లులేని కుర్చీలను తయారుచేసి షోకేసుల్లో ఇలా పెట్టేశారు.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్

కలంస్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం. 1, అశోక్‌నగర్, హైదరాబాద్.

పేరు: కె.చరిత
చదువు: 9వ తరగతి
వయస్సు: 13 సం॥
స్కూలు: సెయింట్‌పాయిస్ గరల్స్ హై స్కూల్
లక్ష్యం: జర్నలిస్ట్ కావడం
హాబీలు: చదవడం, పెయింటింగ్ వేయడం
చిరునామా: కె. చరిత, డాటరాఫ్: కె. లక్ష్మయ్య, ప్రజాశక్తి బుక్ హౌస్, వివేక్‌నగర్, హైదరాబాద్.

పేరు: ఆర్. అరుణ్‌చంద్
చదువు: 1వ తరగతి
వయస్సు: 5 సం॥
స్కూలు: శ్రీ అక్షర టాలెంట్ స్కూల్
లక్ష్యం: ఎస్సై కావడం
హాబీలు: చదవడం, స్విమ్మింగ్, బాక్సింగ్
చిరునామా: ఆర్. అరుణ్ చంద్, నర్సాపురం, వెస్ట్‌గోదావరి.

పేరు: బొడ్డుపల్లి హరికృష్ణ
చదువు: 10వ తరగతి
వయస్సు: 15సం॥
స్కూలు: జడ్.పి.పి.ఎస్.ఎస్.
లక్ష్యం: ప్రజాసేవకుడు
హాబీలు: పెయింటింగ్, క్రికెట్ ఆడడం, మిమిక్రీ చేయడం, వార్తా విశేషాలు సేకరించడం
చిరునామా: బి. హరికృష్ణ, సన్నాఫ్: బి.అంజయ్య, ఎన్‌టిఆర్ నగర్, పానగల్లు, నల్గొండ.

పేరు: ఎం. జితేంద్రబాబు
చదువు: 10వ తరగతి
వయస్సు: 14 సం॥
స్కూలు: జడ్.పి.బి.హెచ్. స్కూల్
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, బొమ్మలేయడం
చిరునామా: ఎం. జితేంద్రబాబు, సన్నాఫ్: సూర్యనారాయణ, బత్తలపల్లి , అనంతపురం.

పేరు: వంక అరవింద్
చదువు: 1వ తరగతి
స్కూలు: లిటిల్‌వింగ్ హైస్కూల్ కాశీబుగ్గ
లక్ష్యం: ఎస్సై కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం, టీవీ చూడడం, ఆటలు ఆడడం
చిరునామా: వంక అరవింద్, సన్నాఫ్: గురుప్రసాద్, హుకుంపేట, కాశీబుగ్గ, శ్రీకాకుళం.

పేరు: నవీన్ చంద్
చదువు: 4వ తరగతి
వయస్సు: 9 సం॥
స్కూలు: శ్రీ అక్షర టాలెంట్ స్కూల్
లక్ష్యం: సైంటిస్ట్ కావడం
హాబీలు: చదవడం, పెయింటింగ్ వేయడం, చెస్ ఆడడం
చిరునామా: ఆర్. నవీన్ చంద్, నర్సాపురం, వెస్ట్‌గోదావరి.